సాక్షి 24|7

కామారెడ్డి


ఆదివారం 20-8-2017



ముందడుగు


కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ మ్యాప్

- 'కాళేశ్వరం' రీడిజైన్‌తో పెరిగిన ఆయకట్టు విస్తీర్ణం
- 22వ ప్యాకేజీ పరిధిలోకి 2.40 లక్షల ఎకరాలు
- పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు
- 23న కామారెడ్డిలో సమావేశం



- వివరాలు 2లో

సాగునీటి సౌకర్యం లేక బీడుగా మారిన భూములకు నీరందించి సస్యశ్యామలం చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన 'ప్రాణహిత' ప్యాకేజీపై కదలిక వచ్చింది. రీడిజైన్ అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టే పనులకు పర్యావరణ అనుమతులకోసం ప్రజాభిప్రాయ సేకరణకు సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. 23న సమావేశం నిర్వహించి ప్రజల అభిప్రాయాన్ని సేకరించనున్నారు. సాక్షి, కామారెడ్డి

భారీ వర్షం


కామారెడ్డిలో వర్షంలో ఇంటికి వెళ్తున్న విద్యార్థులు

సాక్షి, కామారెడ్డి :

జిల్లాలో శనివారం ఓ మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. ఉదయం ప్రారంభమైన వర్షం.. రాత్రి వరకు కొనసాగింది. చిరు జల్లులతోపాటు అప్పుడప్పుడు భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ సీజన్‌లో సరైన వర్షాలు లేక ఇబ్బంది పడ్డ రైతులు.. భారీ వర్షంతో ఊరట చెందారు.

- ఫొటోలు 11లో

తల్లిని చంపిన తనయుడు - వివరాలు 3లో

తండ్రికి తగ్గ తనయ - వివరాలు 16లో

సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

- ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌సింధే
- పెద్దకొడప్‌గల్‌లో ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



మాట్లాడుతున్న హన్మంత్‌సింధే

బిచ్కుంద(జుక్కల్): ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లతో అర్హులైన లబ్ధిదారుల కల నెరవేరుతుందని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో శనివారం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హన్మంత్ సింధే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇళ్ల కోసం ప్రభుత్వానికి ఎంత భారమైనా భరించి సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారన్నారు. పెద్ద కొడప్‌గల్ 50 ఇళ్లు మంజూరు అయ్యాయి. లబ్ధిదారుల ఎంపిక అధికారులు చూసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నరహరి, రాజుల్లా సర్పంచ్ అశోక్ పటేల్, టీఆర్‌ఎస్ నాయకులు వెంకట్రావు, సతీష్ యాదవ్, సాయిరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మోడల్'లో ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి: మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో పలు సీట్లు ఖాళీగా ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఈసీ గ్రూప్‌లో 35 సీట్లు, బైపీసీ గ్రూప్‌లో 4 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'మట్టి గణేశ్ విగ్రహాలను ఉచితంగా అందిస్తాం'

కామారెడ్డి అర్బన్ : వినాయక నవరాత్రుల కోసం మట్టి విగ్రహాలను ఉచితంగా అందించనున్నట్లు కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఆధార్‌కార్డుతో కలెక్టరేట్‌కు వచ్చి పేర్లు నమోదు చేయించుకుని మట్టి విగ్రహాలు పొందాలని సూచించారు.

పర్యావరణ అనుమతులకు చర్యలు తీసుకోండి



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి అర్బన్ : కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించే రిజర్వాయర్లకు పర్యావరణ అనుమతి కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లో పర్యావరణ పరిరక్షణ శిక్షణ బృందంతో మాట్లాడారు. ప్రాజెక్ట్ వల్ల లాభనష్టాలను తెలుసుకునేందుకు 23న దేవునిపల్లిలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నామన్నారు. అభిప్రాయాలను వీడియో రికార్డు చేయాలని, ప్రజల అనుమానాలకు జవాబు ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. 2019 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. భూంపల్లిలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి రూ. 6.50 లక్షలు చెల్లిస్తారన్నారు. సమావేశంలో జేసీ సత్తయ్య, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఈఈ శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ రమేశ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ భూగర్భ, పర్యావరణ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

ముందడుగు

సాక్షి, కామారెడ్డి : జలయజ్ఞంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దీనిని ప్యాకేజీలుగా విభజించారు. 20, 21, 22 ప్యాకేజీల ద్వారా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సాగునీటిని అందించాలని నిర్ణయించారు. ఈ పథకానికి 2009లో కామారెడ్డి పట్టణంలో శంకుస్థాపన చేశారు. మొదట 20, 21 ప్యాకేజీల పనులు మొదలుపెట్టారు. 22వ ప్యాకేజీలో భాగమైన కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజక వర్గాల్లో పనులు కొంత మేర జరిగాయి. భూసేకరణ కూడా జరిగింది. మరికొంత భూమి సేకరించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో ప్రాణహిత–చేవెళ్ల పనులను నిలిపివేసింది. రకరకాల ప్రణాళికల అనంతరం ఇటీవలే ప్రాజెక్టు రీడిజైన్‌ను పూర్తి చేసి ఆమోదించారు. 22వ ప్యాకేజీ కింద గతంలో లక్షా 56 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాలన్న ప్రణాళిక ఉండగా, మారిన డిజైన్ ప్రకారంగా ఆయకట్టు విస్తీర్ణం 2.40 లక్షల ఎకరాలకు పెరిగింది.

ఆరు రిజర్వాయర్ల నిర్మాణం...

పాత ప్రణాళిక ప్రకారం భూంపల్లి రిజర్వాయర్ ఉండగా, కొత్తగా మరో ఐదు రిజర్వాయర్లు నిర్మించాలని ప్రతిపాదించారు. 1.15 టీఎంసీ సామర్థ్యంతో మోతె రిజర్వాయర్, 1.5 టీఎంసీలతో కాచాపూర్ రిజర్వాయర్, 1.5 టీఎంసీలతో తిమ్మక్‌పల్లి రిజర్వాయర్, 0.5 టీఎంసీలతో కాటేవాడి రిజర్వాయర్, 0.5 టీఎంసీ సామర్థ్యంతో దంతెపల్లి రిజర్వాయర్ నిర్మించనున్నారు. వీటి ద్వారా కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు, దోమకొండ, బీబీపేట, గాంధారి, కామారెడ్డి, మాచారెడ్డి, రామారెడ్డి, సదాశివనగర్, రాజంపేట, తాడ్వాయి, లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, నస్రుల్లాబాద్, బాన్సువాడ మండలాలకు చెందిన 1,84,553 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తారు. నిజామాబాద్ జిల్లాలోని వర్ని మండలంలో 3,300 ఎకరాలకు, మెదక్ జిల్లాలోని రామాయంపేట, నిజాంపేట, మెదక్, శంకరంపేట, చేగుంట, వెల్దుర్తి మండలాలకు చెందిన 52,146 ఎకరాలకు నీరందించనున్నారు.

22వ ప్యాకేజీ ఇలా...

కామారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకుగాను 22వ ప్యాకేజీకి రూపకల్పన చేశారు. నిజామాబాద్ జిల్లాలోని మోపాల్ మండలం మంచిప్ప గ్రామంలోని కొండం చెరువు నుంచి ఎత్తిపోతల ద్వారా 11.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసి కామారెడ్డి ప్రాంతం మీదుగా మెదక్ జిల్లాలోని రామాయంపేట మండలం మల్లెచెరువు వరకు ఉన్న లక్షా 56 వేల ఎకరాలకు సాగునీటిని అందించాలని అప్పట్లో భావించారు. అయితే మారిన డిజైన్ ప్రకారం ఆయకట్టు విస్తీర్ణం మరో 84 వేల ఎకరాలు పెరగనుంది. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి, గాంధారి, భిక్కనూరు, దోమకొండ, మాచారెడ్డి, రామారెడ్డి, రాజంపేట, బీబీపేట, తాడ్వాయి, లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, నస్రుల్లాబాద్, బాన్సువాడ, నిజామాబాద్ జిల్లాలోని వర్ని, మెదక్ జిల్లాలోని రామాయంపేట, నిజాంపేట, మెదక్, శంకరంపేట, చేగుంట, వెల్దుర్తి మండలాలకు నీటిని అందించనున్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా రిజర్వాయర్లు, కాలువల నిర్మాణానికిగాను 3,100 ఎకరాల భూమి అవసరం. ఇందులో ఇప్పటికే 949.3 ఎకరాల భూమి సేకరించారు.

23న ప్రజాభిప్రాయ సేకరణ..

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి 22వ ప్యాకేజీ పనులు చేపట్టేందుకుగాను అవసరమైన పర్యావరణ అనుమతులు పొందడంలో భాగంగా ప్రజల అభిప్రాయాలను సేకరించాల్సి ఉంటుంది. ఇందు కోసం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 23న కామారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామంలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్యాకేజీ పరిధిలో ఉన్న జిల్లాలోని 15 మండలాలకు చెందిన ప్రజల నుంచి అభిప్రాయం సేకరిస్తారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వాగు దాటుతూ ఒకరి గల్లంతు

గాంధారి(ఎల్లారెడ్డి):

గాంధారి మండలంలోని దుర్గం గ్రామ పంచాయతీ పరిధిలో గల లొంకతండాకు చెందిన తేజావత్ దేవిసింగ్(35) వాగులో గల్లంతయ్యాడు. తండావాసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దేవిసింగ్ గాంధారిలో ఫర్టిలైజర్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి దుకాణం మూసి బైక్‌పై గ్రామానికి బయలుదేరాడు. వెంట సోదరుడు పర్శ్ మరోబైక్‌పై వచ్చాడు. సాయంత్రం నుంచి భారీ వర్షం కురుస్తుండడంతో తండా సమీపంలోని లోలెవల్ వంతెన ఉధృతంగా పారుతోంది. అయినా దేవిసింగ్ వంతెన దాటడానికి ప్రయత్నించడంతో వాగులో కొట్టుకుపోయాడు. దీనిని గమనించిన పర్శ్ తండావాసులకు సమాచారం అందించాడు. వారు వచ్చి వాగు వెంట వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. దేవిసింగ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని స్థానికులు తెలిపారు.

శిక్షణతో వృత్తి నైపుణ్యం



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ, శిక్షణలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

- కలెక్టర్ సత్యనారాయణ
- ఉద్యోగులకు మూడు రోజుల ఈ–లర్నింగ్ శిక్షణ ప్రారంభం

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి) :

అభ్యాసం, శిక్షణతో వృత్తిలో నైపుణ్యం పెరుగుతుందని కలెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. కామారెడ్డి ఆర్‌కే డిగ్రీ కళాశాలలో జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు ఈ–లర్నింగ్‌పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు.

ప్రతి ఉద్యోగి వృత్తిలో నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలన్నారు. 15 అంశాల్లో శిక్షణ ఉంటుందన్నారు. విలువలను కాపాడాలన్నారు. మొదటి విడతగా 386 మంది ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నామని జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో డీటీసీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి గంగాధర్, తహసీల్దార్ రవీందర్, ఉపగణాంకాధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

- అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి
- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి
- నిజామాబాద్ డీఈవో రాజేశ్



మాట్లాడుతున్న డీఈవో రాజేశ్

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్):

మారుతున్న కాలంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని డీఈవో నాంపల్లి రాజేశ్ సూచించారు. తెలంగాణ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ కళాశాలలో శనివారం జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్‌లకు సమగ్ర ఆన్‌లైన్ ఆధునిక మాడ్యూల్స్ ఆరంభ శిక్షణ (కమ్మిట్) లో భాగంగా ఈ–లెర్నింగ్ శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించగలమన్నారు. 15 మాడ్యూల్స్‌లో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. నిపుణులు తెలిపే అంశాలను చక్కగా అర్థం చేసుకుని విద్యార్థులకు సులభరీతిలో, నాణ్యమైన విద్య నందించే విధంగా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల్లో నైపుణ్యాల పెంపు ముఖ్య ఉద్దేశంగా ఇస్తున్న శిక్షణను శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి శ్రీరాములు, ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్, ఎంసీహెచ్‌ఆర్‌డీ కో – ఆర్డినేటర్ ఆంజనేయులు, ఏఎస్‌వో రామారావు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఒకరి అరెస్టు

వివాహేతర సంబంధం పెట్టుకున్న వ్యక్తే నిందితుడు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలంలోని మాటూర్‌లో ఈనెల 10వ తేదీన వెలుగుచూసిన మహిళ అనుమానాస్పద మృతికేసులో మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి పౌల్ అలియాస్ బేగరి పౌల్ అనే వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఎల్లారెడ్డి సీఐ సుధాకర్ హత్యకేసు వివరాలను వెల్లడించారు. మండలంలోని అచ్చాయపల్లికి చెందిన పడమటి లక్ష్మికి మాటూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌తో 15ఏళ్ల క్రితం వివాహం జరిగింది. లక్ష్మి భర్త శ్రీనివాస్ నాలుగేళ్ల క్రితం మరణించాడు. కాగా భార్యను కోల్పోయిన మాసాన్‌పల్లికి చెందిన ఇమ్మడి పౌల్ గత ఆరునెలల క్రితం నుంచి లక్ష్మితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో కొంతకాలం వీరిద్దరూ కామారెడ్డిలో జీవనం సాగించారు. కాగా వీరిద్దరూ 15రోజుల క్రితం గొడవ పడటంతో లక్ష్మి


హత్యకేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ సుధాకర్

ఒంటరిగా కామారెడ్డి నుంచి మాటూర్‌కు వచ్చేసింది. ఈనెల 6వ తేదీన ఎల్లారెడ్డిలోని వారాంతపు సంతకు వెళ్లిన లక్ష్మిని పౌల్ కలవడంతో వీరిద్దరూ మాటూర్‌కు చేరుకున్నారు. రాత్రి మళ్లీ వీరిద్దరి మధ్య గొడవ జరగడంతో లక్ష్మి నిద్రలోకి జారుకున్న తర్వాత పౌల్ ఇంట్లోని గొడ్డలితో తల, మెడపై నరికి చంపేశాడు. అనంతరం గొడ్డలితోపాటు లక్ష్మి కాళ్ల కడియాలను తీసుకొని పారిపోయాడు. నాలుగు రోజుల అనంతరం లక్ష్మి ఇంటినుంచి దుర్వాసన రావడంతో గ్రామస్తులు ఇచ్చిన సమాచారంమేరకు పోలీసులు లక్ష్మి మృతదేహాన్ని పరిశీలించారు. లక్ష్మి ఇంట్లో లభించిన ఆధారాలతో పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో మండలంలోని తాండూర్ గేట్ వద్ద శనివారం అనుమానాస్పదంగా తిరుగుతున్న పౌల్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా లక్ష్మిని హత్య చేసినట్లు నేరం అంగీకరించినట్లు సీఐ తెలిపారు. పౌల్ వద్ద నుంచి గొడ్డలితోపాటు మృతురాలికి సంబంధించిన కాళ్ల కడియాలను స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు. నాగిరెడ్డిపేట ఎస్సై పూర్ణేశ్వర్, కానిస్టేబుల్ ఖాజా సమావేశంలో ఉన్నారు.

కన్నతల్లిని చంపిన కొడుకు?

- విరిగి ఉన్న ఎడమ కాలు, ఎడమ చేతిపై తీవ్ర గాయం
- సైకోగా మారి కొట్టి చంపాడని గ్రామస్తుల ఆరోపణ
- పోలీసుల అదుపులో నిందితుడు బాల్‌రెడ్డి


ఎల్లవ్వ మృతదేహం


బాల్‌రెడ్డి

దోమకొండ(కామారెడ్డి): నవ మాసాలు మోసి, కని, పెంచిన తల్లిని కుమారుడు హత్య చేశాడని, సైకోగా మారి కొట్టి చంపాడని గ్రామస్తులు ఆరోపించారు. మృతురాలి ఎడమకాలు విరిగి ఉండగా, ఎడమ చేతిపై తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బీబీపేట మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొలుగురి ఎల్లవ్వ(74)ను కుమారుడు కొలుగురి బాల్‌రెడ్డి కొట్టి చంపాడు. ఏల్లవ్వ భర్త గంగారెడ్డి 20 ఏళ్ల క్రితం మృతి చెందాడు. ఆమెకు ఒక్కగానొక్క కుమారుడు బాల్‌రెడ్డి. అతడిని ఆప్యాయంగా పెంచుకుని సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారం గ్రామానికి చెందిన బాల్‌లక్ష్మితో వివాహం జరిపించింది. బాల్‌రెడ్డికి ఇద్దరు కూతుళ్ల పవిత్ర, యోగేశ్వరి ఉన్నారు. వ్యవసాయ పనుల చేసుకునే బాల్‌రెడ్డి మద్యానికి బానిసగా మారి తరచూ భార్యను, తల్లిని కొట్టేవాడు. అతడి వేధింపులు భరించలేక భార్య బాల్‌లక్ష్మి తన ఇద్దరు కూతుళ్లను తీసుకుని నాలుగు సంవత్సరాల కి్రతం తల్లిగారిల్లు పోతారం వెళ్లిపోయింది. నాటినుంచి తల్లిని కూడా కొట్టేవాడని గ్రామస్తులు తెలిపారు. కొడుకు పెట్టే హంసను భరించలేని తల్లి కొన్ని రోజులు బంధువుల ఇంటికి వెళ్లిపోయిందని పేర్కొన్నారు. మద్యం మత్తులో సైకోగా మారి కొట్టే అలవాటు ఉన్న బాల్‌రెడ్డి శుక్రవారం అర్ధరాత్రి తల్లిని కొట్టి చంపాడని గ్రామస్తులు తెలిపారు. కాగా శనివారం ఉదయం తన తల్లి ఇంటిలో ఉన్న గచ్చులో జారిపడి చనిపోయిందని చుట్టుపక్కల వారికి తెలిపాడు. దీంతో వారు గ్రామ వీఆర్‌వో అశోక్‌కు సమచారం అందించగా ఆయన పోలీసులకు విషయం తెలియజేశారు. బీబీపేట ఏఎస్సై భువనేశ్వర్‌రావ్, భిక్కనూరు సీఐ కోటేశ్వర్‌రావు ఘటనా స్థలానికి చేరుకుని బాల్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. కామారెడ్డి డీఎస్పీ ప్రసన్నరాణి గ్రామానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. తాను చంపలేదని బాల్‌రెడ్డి తెలుపడంతో వారు డాగ్‌స్వాడ్‌ను కూడా అక్కడికి రప్పించారు. నిందితుడు బాల్‌రెడ్డిపై 302 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఎరియా ఆస్పత్రికి పంపినట్లు సీఐ వివరించారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

పిట్లం(జుక్కల్): మండలంలోని ఖంభాపూర్ గ్రామానికి చెందిన సాకలి సాయిలు(30)(తండ్రి లక్ష్మయ్య) మద్యానికి బానిసై, ఆర్థిక ఇబ్బందులతో శనివారం ఉదయం ఇంటి వెనకాల ఉన్న పశువుల కొట్టంలో దూలానికి ఉరి వేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రాజలింగం తెలిపారు. మృతుడి భార్య భూమవ్వ, కూతురు, కుమారుడు ఉన్నారన్నారు. భూమవ్వ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు వివరంచారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



ధర్పల్లి(నిజామాబాద్ రూరల్): మండలకేంద్రానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త మహమ్మద్ రియాజ్ అలియస్ ఇమ్రాన్(29) శనివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ధర్పల్లి పాత బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి బైక్‌పై రియాజ్ స్నేహితులు అబ్దుల్ మోహిద్, అబ్దుల్ సలీమ్‌తో కలిసి వెళ్లుతున్నాడు. బైక్ అదుపు తప్పి పడిపోవటంతో రియాజ్ గాయపడ్డాడు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగా శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య తస్లిమా బేగం, కుమారుడు ఉన్నాడు.

మహిళ అదృశ్యం



మాచారెడ్డి(కామారెడ్డి): మండలంలోని మంథని దేవునిపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ ఈనెల 1వ తేదీన అదృశ్యమైనట్లు మాచారెడ్డి ఎసై నరేశ్ తెలిపారు. గ్రామానికి చెందిన మొల్ల లలిత బయటకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదని తెలిపారు. భర్త లింగం బంధువుల ఇండ్లల్లో వెతికిన అనంతరం ఆచూకీ తెలియకపోవడంతో శనివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన వివరించారు.

ఎస్సీ వర్గీకరణ కోసం దత్తాత్రేయకు వినతి



నిజామాబాద్‌నాగారం(నిజామాబాద్ అర్బన్): ఆర్టికల్ 341ను సవరించి ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని కేంద్ర కార్మిక ఉపాధి కల్పనాశాఖ మంత్రి బండారు దత్తాత్రేయకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. వారిలో సంఘం రాష్ట్ర కార్యదర్శి రేనుకుంట నాంపల్లి, ప్రతినిధులు రాంచందర్, సురేష్, రవి, నాయకులు పాల్గొన్నారు.

23న జిల్లాలో 'జనసేన' శిబిరం

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్):

రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలనుకునే మేధావులు, యువతీ యువకుల కోసం ఈనెల 23వ తేదీన నగరశివారులోని శ్రావ్య గార్డెన్‌లో జనసేన శిబిరం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వారందరికీ ఈ–మెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా శిబిరం వివరాలు, సమయాన్ని జిల్లా జనసేన ప్రతినిధులు తెలియజేస్తారని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేక పోయిన వారు శిబిరం వేదిక వద్ద తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

న్యాయం చేయాలని మహిళ ఆందోళన


పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న రాజశ్రీ

- పోలీస్ స్టేషన్ ఎదుట మహిళా సంఘాలతో కలిసి నిరసన
- సీఐ హామీతో ఆందోళన విరమించిన బాధితురాలు

బాల్కొండ: తన భర్త నుంచి రావాల్సిన డబ్బులు ఇప్పించాలని ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజశ్రీ, శనివారం ముప్కాల్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపింది. వివరాలు.. కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజశ్రీకి, ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌కు చెందిన బాల్‌కృష్ణకు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే రాజశ్రీని బాల్‌కృష్ణ తరుచూ వేధిస్తుండటంతో గతనెల రోజుల క్రితం ముప్కాల్ ఠాణాలో ఇరు వర్గాలను పిలిచి మాట్లాడారు. పెద్ద మనుషుల ఒప్పందంలో విడాకులు జరిగాయి. ఒప్పందం ప్రకారం రాజశ్రీ పెళ్లి సమయంలో ఇచ్చిన వరకట్నం డబ్బులను వడ్డీతో సహా చెల్లించాలని ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. కానీ డబ్బులు చెల్లించకుండా బాల్‌కృష్ణ తప్పించుకుంటున్నాడని, న్యాయం చేయాలని రాజశ్రీ ఆవేదన వ్యక్తం చేసింది. ఆమెకు పలు మహిళా సంఘాల నాయకురాళ్లు మద్దతు తెలిపుతూ ఎస్సై విజయ్‌కుమార్‌తో వాగ్వాదానికి దిగారు. అనంతరం టీఆర్ఎస్ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు వనజ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న ఆర్మూర్ రూరల్ సీఐ లక్ష్మీనరసింహ స్టేషన్‌కు వచ్చి రాజశ్రీకి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రాజశ్రీ, మహిళ సంఘాల సభ్యులు వెనుదిరిగారు.

వివాదాస్పద భూమి పరిశీలన


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీవో, డీపీవో

సిరికొండ(నిజామాబాద్ రూరల్): మండలంలోని కొండాపూర్ గ్రామంలో వివాదాస్పద ప్రభుత్వ భూమిని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణమూర్తి, ఆర్డీవో వినోద్‌కుమార్ శనివారం పరిశీలించారు. గ్రామంలో 522 సర్వే నంబర్‌లో మసీదు వద్ద ఉన్న ప్రభుత్వ భూమి తమదంటే దమదని ముస్లింలు, సమీపంలో కమ్యూనిటీ హాల్ ఉన్న గిరిజనులు వాదనకు దిగారు. ఇరు వర్గాలు ఫిర్యాదు చేసుకోవడంతో డీపీవో, ఆర్డీవో భూమిని పరిశీలించారు. తగిన విచారణ చేసి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు గ్రామస్తులకు తెలిపారు. సర్పంచ్ రమేశ్, ఎంపీటీసీ రాంసింగ్, కోఆప్షన్ సభ్యుడు అబ్బాస్, తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఈవోపీఆర్డీ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

నిజామాబాద్ వాతావరణం

గరిష్ఠం	కనిష్ఠం
28.2°	24.0°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

స్టేజ్ డెకరేటర్స్

నిజామాబాద్

	ఫోన్ నెంబర్
ఆరాధ్య ఈవెంట్స్	90593 66663
బంధన్	94401 40091
బాలాజీ	99488 77791
భారత్ ఫ్లవర్	97041 17574
సతీష్ ఫ్లవర్	77025 79631
4ఎస్	84988 78818
దేవీ	98493 27556
ఇందూర్	98484 72247
ఏక్తా	99482 76856
ఫేమస్	98492 35928
గంగా	98489 09343
జావిద్	98486 66576
కళా	94407 93322
కేజీఎన్	98486 11029
కుష్బు	92469 14240
మానస	99484 80451
గౌస్ ఫ్లవర్	98482 58987
మెగా	92461 11116
మెగా కిశోర్	98859 59837
మిలాన్	94400 07860
ఎంఎన్	98664 23262
ముస్తఫా ఫ్లవర్	90003 03786
నిమిషాంబా	97040 29825
ఎన్ఆర్	97000 75552
నవరంగ్	96761 57835
న్యూ రాయల్	99631 30494
నూతన్	80961 89994
ప్రభాకర్	98490 59327
రాయల్	98491 05715
సద్గురు	99894 63136
సాయితేజ	99124 08197
సాయికృప	97057 54228
సరోజ్ ఈవెంట్స్	94405 33293
సోఫియన్ ఫ్లవర్	84639 95145
శ్రీ ఫ్యాషన్	99856 06327
శ్రీ వాణి	95535 55953
శ్రీజ	94400 20148
శ్రీ సాయి వెంకటేశ్వర	90305 86009
తేజస్విని	99631 30494
తుబా	98492 45931
వెంకటేశ్వర	99496 85430
విజయలక్ష్మి	96033 37111
వైష్ణవి	90593 04148

ఆర్మూర్

రిత్వేజ్ ఫ్లవర్	94402 26622
యాదగిరి	99483 98466
రమేశ్, డెకరేటర్స్	99852 64151
రాజు	90105 45113
తిరుమలేశ్	96660 15456
తుకారం	99120 34511
ధర్మేందర్	98491 86223

కామారెడ్డి

విపుల్	98855 87982
అమ్మమ్మ	91544 22245
శ్రీ సాయి	99494 54172
కల్చర్	95050 00207
హనుమాన్	86863 91010

ఎల్లారెడ్డి

శ్రీనివాస్	99496 85440
గోపాల్	98492 92415
ఇస్మాయిల్	94403 50784
హఫీజ్	97041 18644

వ్యవసాయ సమాచారం

నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, కార్యదర్శుల ఫోన్ నెంబర్లు

వర్ని	గంగారాం	94405 73575
కోటగిరి	ఎస్.శంకర్	93900 67906
కమ్మర్‌పల్లి	డి.నర్సయ్య	98488 83046
వేల్పూర్	పుట్ట లలిత	96426 70750
బోధన్	ముంతాజ్‌బేగం	99899 75195
ఆర్మూర్	వై.కవిత	98480 56210

కార్యదర్శులు

నిజామాబాద్	కె.సంగయ్య	73307 33218
బోధన్	ఎం.సాయిబాబా	73307 33240
వర్ని,కోటగిరి	ఎస్.మధుకర్	73307 33243
ఆర్మూర్, వేల్పూర్, కమ్మర్‌పల్లి	కె.పూర్యా	73307 33245

నిజామాబాద్ జిల్లా హార్టికల్చర్, సెరికల్చర్ అధికారులు

సునందారాణి	డీడీ	83744 49878

క్లస్టర్ లెవల్ అధికారులు

బోధన్	పండరి	83744 49353
ఆర్మూర్	మహిపాల్	83744 49868
నిజామాబాద్	రవీందర్	98666 47855
భీమ్‌గల్	సంధ్యారాణి	83744 49352
డిచ్‌పల్లి	సలీమ్	83744 49876

మార్క్‌ఫెడ్ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మేనేజర్

చంద్రశేఖర్ 76809 48064

ఆయిల్‌ఫెడ్ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మేనేజర్

సునిల్ 98665 50055

మండల్ లెవల్ ఆఫీసర్స్

విద్యాసాగర్	ఆర్మూర్, బాల్కొండ, మెండోర, ముప్కాల్	83744 49867
శశిరాజ్	భీమ్‌గల్, వేల్పూర్, సిరికొండ	83744 49865
సునీల్	మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల	83744 49358
స్నేహ	డిచ్‌పల్లి, మోపాల్, నిజామాబాద్ రూరల్	83744 49360
సుధీర్‌రాజ్	జక్రాన్‌పల్లి, నందిపేట్	83744 49862
వెంకటేష్	ఇందల్వాయి, ధర్పల్లి	83744 49357
సునీత	బోధన్, ఎడపల్లి	83744 49869
అనిల్	నవీపేట్, రెంజల్, మాక్లూర్	83744 49356

నజీర్, వ్యవసాయాధికారి, వర్ని	88866 13142
స్వర్ణలత, ఏఈవో, వర్ని	73964 32521
వ్యవసాయ పరిశోధన కేంద్రం అధిపతి, రుద్రూర్	98482 68672
కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, రుద్రూర్	99896 23830

ఫర్టిలైజర్ సెంటర్లు

రైతు సేవా, పోతంగల్	99481 15706
మన గ్రోమోర్ సెంటర్, కోటగిరి	83744 48693
జనతా ఫర్టిలైజర్, కోటగిరి	93947 02059
గణేశ్ ఫెస్టిసైడ్, కోటగిరి	94922 07121
కల్పన ఫెస్టిసైడ్, కల్లూరు	99638 61338
లక్ష్మినర్సింహ, కోటగిరి	99637 11066
రవీందర్, ఏవో, కోటగిరి	72888 94565
ఉమా, ఏఈవో, కోటగిరి	80196 12988

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు.. దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు


సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు



ఇంకుడుగుంతలో మురికినీరు

భిక్కనూరు: భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఇంకుడు గుంత మురికినీరుతో నిండిపోయింది.దీంతో ఆ ఇంకుడు గుంత దోమలకు ఆవాసంగా మారింది. దీంతో విద్యార్థులకు దోమలు కుడుతున్నాయి. వెంటనే మురికి గుంతగా మారిని ఇంకుడు గుంతను శుభ్రం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

తట్టును తరిమేద్దాం



మాచారెడ్డిలోని భవానీపేటలో వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం



దోమకొండ మండలం అంబారిపేట గ్రామంలో..



రామేశ్వర్‌పల్లిలో..

మాచారెడ్డి: తట్టు వ్యాధిని తరిమేయడానికే మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ చేస్తున్నట్లు మాచారెడ్డి వైద్యాధికారి రాజుగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని భవానీపేట్, పాల్వంచమర్రి, ఫరీదుపేట, వాడి గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ వాక్సిన్ తప్పనిసరిగా చేయించాలన్నారు. 1442 మంది పిల్లలకు గాను 1316 మంది ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు ఆయన వెల్లడించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు సునందసంతోష్, మమత శంకర్, మంజూల, గంగవ్వ, భవానీపేట ప్రధానోపాధ్యాయుడు బల్‌రాం, వైద్య సిబ్బంది భారతి, వసంత, రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు ఉన్నారు.

దోమకొండలో..

దోమకొండ: మండల కేంద్రంతో పాటు అంబారిపేట, సంఘమేశ్వర్, అంచనూరు గ్రామాల్లో శనివారం వైద్య సిబ్బంది విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సినేషన్ టీకాలు వేశారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. 15ఏళ్ల లోపు పిల్లలందరికీ టీకాలు వేయించుకోవాలని ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బీబీపేట మండల కేంద్రంతో పాటు జనగామ, రాంరెడ్డిపల్లి, యడారం, మల్కాపూర్, తదితర గ్రామల్లో కూడా విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సినేషన్ వేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామల సర్పంచ్‌లు కుంట గంగవ్వ, లొపల్లి లత, లక్ష్మన్, గాడిలింగం, శంకర్‌గౌడ్, మండలి వెంకటేష్, వైద్య సిబ్బంది వినోద్, డేబోరా, రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, ఎస్ఎంసీ డైరెక్టర్ సలీం ఉన్నారు.

ఆరు గ్రామాల్లో ..

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లి, బస్వాపూర్, ర్యాగట్లపల్లి, ఇసన్నపల్లి, కంచర్ల, గుర్జకుంట గ్రామాల్లో రుబెల్లా వ్యాక్సిన్ టీకాలను శనివారం వేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ టీకాలను వేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్ది శ్యామల చంద్రకాంత్‌రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్లరాజిరెడ్డి, పాలకేంద్రం మండల అధ్యక్షుడు మామిడి భూపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కందడి బాల్‌రెడ్డి, నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, పైతరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

బీబీపేటలో రోగులకు పండ్ల పంపిణీ

దోమకొండ: మండల కేంద్రంలో శనివారం నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. శ్రీసంత్ సేనా మహరాజ్ జయంతి సందర్భంగా వారు ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు జొన్నల గణేష్, ప్రతినిధులు యాదగిరి, సిద్ధరాములు, కమలేష్, స్వామి, శ్రీనివాస్, పరశురాములు, ధర్మపురి, భూమయ్య, మల్లయ్య ఉన్నారు.

కాచాపూరులో రెవెన్యూ సర్వే



రికార్డులను పరిశీలిస్తున్న సిబ్బంది

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ గ్రామంలో రెవెన్యూ అధికారులు భూముల సర్వేను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్‌వోలు రవి, నరేష్, మోహన్ ఇంటింటా తిరుగుతూ రైతుల వద్ద ఉన్న పాసుపుస్తకాలను తమ వద్ద ఉన్న రికార్డులతో సరి చూసుకున్నారు.

ఫొటోగ్రాఫర్‌కు పురస్కారం



అవార్డు అందుకుంటున్న రాజశేఖర్

కామారెడ్డి క్రైం: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్‌లోని ఆర్ట్ గ్యాలరీలో జరిగిన వేడుకల్లో ఉత్తమ ఫొటోకు పురస్కారం అందింది. పండుగల విభాగంలో కామారెడ్డికి చెందిన ఫొటోగ్రాఫర్ రాజశేఖర్ తీసిన బోనాల పండుగ ఫొటో ఎంపికైంది. అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ, పౌరసంబంధాల శాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్‌ల చేతుల మీదుగా కుమ్మరి రాజశేఖర్ శనివారం అవార్డును అందుకున్నారు. అవార్డుతో పాటు రూ.10వేల నగదు, ప్రశంసాపత్రాలను అందజేశారు. స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

రోడ్డు వెడల్పు పనులపై గ్రామస్తుల సమావేశం

45ఫీట్ల వెడల్పుతో సర్కిల్ ఏర్పాటునకు నిర్ణయం



రోడ్డు వెడల్పు పనులపై చర్చిస్తున్న గ్రామస్తులు

దోమకొండ: మండల కేంద్రంలో జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనుల విషయంలో శనివారం గ్రామస్థులు గ్రామ పంచాయతీ కార్యాయలంలో సమావేశం జరిపారు. ఈసందర్భంగా గ్రామస్థులు పంచాయతీ పాలకవర్గం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలో పంచాయతీ తరపున ఎలాంటి సమాచారం లేకుండానే తమ ఇళ్లు కూల్చివేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేత తీరుపై ఆర్‌అండ్‌బీ ఏఈ నాందేవ్‌తో పాటు పాలకమండలి వారు తమకు నష్టపరిహారం ఎలా అందిస్తారని ప్రశ్నించారు.

45ఫీట్ల వెడల్పుతో..

గ్రామంలోని గాంధీచౌక్ వద్ద 45 ఫీట్ల వెడల్పుతో సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని ఈసందర్భంగా గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు తీర్మానించారు. గాంధీచౌక్ వద్ద సర్కిల్ ఏర్పాటు కొసం గతంలో ఉన్న పాత బస్టాండ్‌గదిని, షెడ్లును తొలగించాలని, మండల పరిషత్ కార్యాలయం ప్రహరీని తొలగించడానికి నిర్ణయంచారు. గ్రామ సర్పంచ్ దీకొండ శారద, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కుంచాల శేఖర్, విండో చైర్మన్ నర్సారెడ్డి, ఉపసర్పంచ్ కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఐరేని నర్సయ్య, దీకొండ రాంచంద్రం, వివిధ పార్టీల నాయకులు, వార్డుసభ్యులు ఉన్నారు.

సీనియర్ ఫొటో, వీడియోగ్రాఫర్లకు సన్మానం



ఫొటో, వీడియోగ్రాఫర్లను సన్మానిస్తున్న దృశ్యం

కామారెడ్డి అర్బన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ఈ సందర్భంగా శనివారం కామారెడ్డి జిల్లా ప్రొఫెషనల్ ఫొటో వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లను కామారెడ్డి ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జిల్లా అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్ సన్మానించారు. జిల్లాలోని ఆయా గ్రామాలకు చెందిన సీనియర్ ఫొట్రోగాఫర్లు సబ్బని శ్రీనివాస్, అల్వాల విజయ్, సామల ప్రభు, తుమ్మ సాయిబాబా, కోటగిరి సిద్ధిరాములు, చెట్కూరి సుధీర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జి.రాజ్‌కుమార్, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బావి పూడ్చివేత

భిక్కనూరు: మండలం కేంద్రంలో వ్యవసాయమార్కెట్ నూతన కార్యాలయం కోసం మార్కెట్ యార్డులో ఉన్న పాతబావిని శనివారం పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పొక్లెయిన్‌తో బావిని పూడ్చే పనులు చేపట్టారు.

లోకల్ వాయిస్

కఠినంగా శిక్షించాలి



భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లిలో గతనెల 28న అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలి. రెండు రోజుల్లో పట్టుకుంటామని హామీ ఇచ్చిన పోలీసులు సంఘటన జరిగి 20 రోజులు గడిచిన ఇంత వరకు ఎవ్వరినీ పట్టుకోలేదు. కేసులో ఏమాత్రం పురోగతిని పోలీసులు సాధించకపోవడం మాకు ఎంతగానో బాధిస్తుంది. కుల మతాలకు ప్రతీకగా ఉండే భిక్కనూరు మండలాన్ని కొందరూ శాంతిభద్రతలకు విఘాతల కలిగించే పనులు చేస్తున్నారు.

– స్వామి, అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ కమిటీ భిక్కనూరు మండల కన్వీనర్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

ఉచిత కంప్యూటర్ శిక్షణ

■ C.E.W.S ద్వార యువతి యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ DCA, డాటాఎంట్రి, DTP, Tally, C-Lang, ఈ అవకాశం 3 రోజులు మాత్రమే NZB. సంప్ర: మహేష్- 8185900572, 9390668814 [Z-594540]

EDUCATION

■ మదీన & నవభారత్ హిందీ పండిట్ కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note : మధ్యవర్తులను నమ్మవద్దు. కరస్పాండెంట్ - 88855 05185, ప్రిన్సిపల్ - 96426 57140, [L-598016]

Real Estate

ఫ్లాటు అమ్మబడును

■ బోధన్ రాకాసిపేట్ గవర్నమెంట్ ప్రైమరి స్కూల్ ప్రక్కన 1600 చ॥గజాలు గల ఫ్లాటు అమ్మబడును. సంప్రదించండి. 7893626999, 8978865650 [Z-843346]

R/E WATNED

■ WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

PLOT FOR SALE

■ Medchal HMDA Prime Villa Plots NH-44 Facing Venture Gated Community all Amenit ies Direct Access to Medchal Rly. Stn. Spot Reg. 70% Loan. 9963584000, 9959392345. [H-693483]

HOUSE FOR SALE

■ Shamirpet 2 BHK House for Sale Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693348]

Services

BUSINESS OFFER

■ Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V-360]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడిదారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డెటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-173]

■ ఇంట్లో ఉంటూ ఎలాంటి మెషినరీ లేకుండా LCD గార్డ్స్ తయారీ, తయారైనవి మేమే కొంటాం నెలకు అధిక సంపాదన. సంప్ర: 9502206994. [H-693424]

Wanted

WANTED

■ Wanted Teachers to Teach Maths, Biology, Social, Computer Operator and Abacus Faculty from 1 Std - X Std. E/M. Note: Wanted Drivers and Bus Cleaners. Cont: 9440702018, NZB. [Z-545957]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ పని చేయుటకు "లేడి రిసిప్షనిస్ట్" కావలెను. 10.00 AM to 1.00 PM కామారెడ్డి. సంప్రదించండి: 8099566666 [Z-848083]

■ వికలాంగులకు మాత్రమే. రండి కోర్స్ పూర్తి చేయండి. జాబ్‌తో వెళ్ళండి A: 18-35, Q: 10th & Above@Grow Dr.Reddy Foundation క్లాక్ టవర్ Sec'bad.Ph: 9000714503/ 9177787042 [H-693520]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ హైదరాబాద్‌లో PNSపెస్ట్ కంట్రోల్‌లో Maleహెల్పర్స్ బైక్ డ్రైవింగ్ వచ్చిన వారు కావలెను. అ: 10th పాస్/ ఫెయిల్. వయస్సు: 20-28 సం॥లు. మంచి జీతం,వసతి+ భోజనం కలదు. ఫోన్: 7095362794. [H-693777]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్రదించండి. ఫోన్:7396713998 [HA-693929]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఫొటోగ్రఫీ వృత్తి పవిత్రమైనది



కామారెడ్డి అర్బన్: మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ



ఇందూరు: ప్రసంగిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి అర్బన్: పాత జ్ఞాపకాలను పదిలపర్చే ఫొటోగ్రాఫర్ల వృత్తి ఎంతో పవిత్రమైందని, ఫొటోగ్రాఫర్లంతా వృత్తి పరంగా బాగా ఎదగాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యనారాయణ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి అయ్యప్ప ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ, మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం నాయకులు శ్రీనివాస్, సంగమేశ్వర్, సంతోష్‌రెడ్డి, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు. ఉదయం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లు డీకొండ నర్సయ్య, డీకొండ రాంచంద్రంను కలెక్టర్ సత్యనారాయణ సన్మానించారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఫొటో ఎన్నో భావాలను తెలియజేస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి ఫొటో జర్నలిస్టులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఫొటోగ్రాఫర్స్ కార్యవర్గ సభ్యులను ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, నగర మేయర్ ఆకుల సుజాతలు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ పోటీలో రాజ్‌కుమార్(సాక్షి) ప్రథమ, రవీందర్‌నాయక్ ద్వితీయ, రతన్‌రెడ్డి తృతీయ బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో ముర్తుజా, ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోవిందరాజు, అధ్యక్షుడు రాజ్‌కుమార్, కార్యదర్శి వేణుగోపాల్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాజేశ్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షుడు అంగిరేకుల సాయిలు, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బాలార్జున్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంగాదాస్, జమాల్‌పూర్ గణేశ్, నర్సింహచారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు 'సీపీఎస్' వద్దు

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి



భిక్కనూరు(కామారెడ్డి): ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానం పదవీ విరమణ పొందిన తర్వాత తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి అన్నారు. భిక్కనూరులో శనివారం ఎంఈఓ కార్యాలయం ఎదుట సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్ రద్దు కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిర్వహిస్తున్న సామూహిక సెలవుకు పీఆర్టీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఆరోజు కామారెడ్డిలో నిర్వహించనున్న ధర్నాకు ప్రభుత్వ ఉద్యోగులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్‌టియూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బాపురెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిద్ధరాంరెడ్డి, గిరిధర్, నేతలు బాలాచారీ, మధుసూధన్ రెడ్డి, బిల్యా, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫెలోషిప్ అవార్డును అందుకున్న జిల్లావాసి



అవార్డు అందుకుంటున్న గంగాధర్

బాన్సువాడ టౌన్(బాన్సువాడ): ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో దేశాయిపేట్‌కు చెందిన గంగాధర్ యాదవ్ ఫెలోషిప్ అవార్డు అందుకున్నారు. సిగ్మా అకాడమీ ఆఫ్ ఫొటోగ్రఫీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సాలార్‌జంగ్ మ్యూజియంలో అంతర్జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్‌కు ఫిప్ డైరెక్టర్ జనరల్ బి.కే. సిన్హా ఫొటోగ్రఫీ ఫెలోషిప్ అవార్డును అందజేశారు.

పాముకాటు మందుపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తుకారాం

నవీపేట(బోధన్): ఆస్పత్రులలో అందుబాటులో ఉన్న పాముకాటు మందులపై అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్ సూచించారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జరిగిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రమాదకర పాటుకాటుపై అవగాహన లేమితో మారుమూల గ్రామస్తులు మూఢనమ్మకాలను విశ్వసిస్తున్నారని, నాటు వైద్యానికి ప్రాధాన్యత నిస్తున్నారని పేర్కొన్నారు. పాముకాటుతో పాటు కుక్క కాటుకు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనంతరం ఆస్పత్రిలో కల్పించాల్సిన మౌలిక వసతులపై చర్చించారు. రాత్రివేళలో వెలుతురు కోసం ఆవరణలో అదనపు బల్బులను అమర్చాలని, నూతన వైరింగ్‌ను విస్తరించాలని, ప్రసూతి గదిలో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని తీర్మానాలు చేశారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంటిజెన్సీ వర్కర్లు లక్ష్మి, సత్తెమ్మ, గంగామణిలకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాజేందర్‌గౌడ్, సర్పంచ్ కపిల, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు సూరిబాబు, వైద్యులు ప్రమీద, జవేరియా సుల్తానా, ఆసుపత్రి సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జిలకు ఘన స్వాగతం



నిజామాబాద్ లీగల్(నిజామాబాద్ అర్బన్): నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల జడ్జీల సమావేశంలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన హైకోర్టు జడ్జీలకు నిజామాబాద్ బార్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం నిజామాబాద్ కోర్టులో పాత నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల జడ్జీలతో ఏర్పాటు చేసిన సమావేశానికి హైకోర్టు జడ్జీ, నిజామాబాద్ ఇన్‌చార్జీ జడ్జి ఏ శంకర్‌నారాయణ, హైకోర్టు సీనియర్ జడ్జీ రామసుబ్రహ్మణ్యం హాజరయ్యారు. వారిని కలిసిన వారిలో న్యాయవాదులు ఎం. రాజేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రమేశ్, గణపతి తదితరులు ఉన్నారు.

3వ రోజు 78.91శాతం వ్యాక్సినేషన్

నిజామాబాద్ అర్బన్: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం మూడోరోజు శనివారం జిల్లావ్యాప్తంగా 78.91శాతం నమోదైంది. 21,795 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా 17,198 మందికి వ్యాక్సినేషన్ చేశారు. 160 పాఠశాలల్లో పిల్లలకు టీకాలు వేశారు.



కామారెడ్డి శివారులోని శారద వృద్ధాశ్రమంలో భోజనం చేస్తున్న వృద్ధులు..

వృద్ధాప్యం కావద్దు శాపం

రేపు వృద్ధుల దినోత్సవం

- అందరూ ఉన్నా.. అనాథలు కావద్దు..
- వారిని కంటికి రెప్పలా కాపాడుకుందాం
- పండుటాకుల పట్ల బాధ్యతగా వ్యవహరిద్దాం
- లేకుంటే శిక్ష తప్పదు
- వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టం

బిడ్డకు చిన్న దెబ్బ తగిలితేనే తల్ల డిల్లే అమ్మ.. పిల్లలు జీవితంలో ఎక్కడ వెనకబడుతారోనని అనుక్షణం పరితపించే నాన్న.. ఇలా తమ కడుపున పుట్టిన వారి కోసం సర్వస్వాన్నే అర్పించిన ఆ తల్లిదండ్రులకు వృద్ధాప్యం శాపంగా మారుతోంది. జీవిత చరమాంకంలో కన్నబిడ్డల నిరాదరణకు గురై, అందరూ ఉన్నా అనాథలుగా మిగులుతున్నారు. జిల్లావ్యాప్తంగా నిరాదరణకు గురైన, అనాథ వృద్ధుల కోసం స్వచ్ఛంద సంస్థలు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు, వృద్ధుల సంఘాలు పని చేస్తున్నాయి. ప్రభుత్వం కూడా వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు, చట్టాలు అమలు చేస్తోంది. రేపు వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఈ వారం వీకెండ్...

మోర్తాడ్(బాల్కొండ) :

పెద్దల మాట చద్దన్నం మూట అని చిన్న నాడు చదువుకున్నాం. కానీ మనకు చదువు, సంస్కారం, సంస్కృతిని నేర్పిన వారిని, మన నిండు జీవితానికి కారణమైన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేస్తున్నాం. జీవిత చరమాంకంలో వారిని భారంగా భావిస్తున్నాం. అనాథలైన వృద్ధులకు ఉపయోగపడాల్సిన వృద్ధాశ్రమాలు.. అందరూ ఉన్న వృద్ధులకు ఆశ్రయాలుగా మారుతున్నాయి. మలిదశలో ఉన్న వారిని కంటిపాపలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నా.. ఆ బాధ్యతలను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం కనిపిస్తుంది. అందుకే వృద్ధాప్యం ఎవరికీ శాపం కారాదు. వృద్ధులు మన పాలిటి దైవ సమానులు. వారు చూపిన సన్మార్గంలో నడుస్తూ వారి నిండు జీవితంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుంచుకోవాలి. కొంతమంది తమ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేస్తున్నారని గుర్తించిన ప్రభుత్వం చట్టపరంగా వృద్ధులకు హక్కులను కల్పించింది. వారి కోసం ప్రత్యేకంగా చట్టాన్ని రూపొందించింది.



సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007..

సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007ను ప్రభుత్వం అమలులోకి తీసుకవచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం తల్లిదండ్రులు, తాతలు, నానమ్మ, అమ్మమ్మలను నిర్లక్ష్యం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవచ్చు. వృద్ధులకు నెలకు అవసరమైన భత్యంను కోర్టు ద్వారా ఇప్పించడానికి మెయింటెనెన్స్ కేసును నమోదు చేయవచ్చు. 125 సీఆర్‌పీసీ ప్రకారం ఎవరైనా కుటుంబ సభ్యులు తమ కుటుంబంలోని వృద్ధులను సంరక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే ప్రతినెలా భత్యం చెల్లించడానికి నిర్దేశించిన సెక్షన్ ఇది. వృద్ధులు ఏదైనా వ్యాధిబారిన పడినా, రోజువారి మందులు, ఆహారం కోసం, ఇతర ఖర్చుల కోసం తమ కుటుంబసభ్యుల నుంచి భత్యం పొందడానికి మెయింటెనెన్స్ కేసును నమోదు చేయవచ్చు. వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. ఇప్పటివరకు జిల్లాలో అనేక ఫిర్యాదుల అందినా కౌన్సెలింగ్ ద్వారానే పోలీసులు వృద్ధుల సమస్యలను పరిష్కరించారు. తల్లిదండ్రులు గానీ తాతలు, నాయనమ్మలు, అమ్మమ్మల ద్వారా కేసులు నమోదు అయిన సందర్భాలు లేవు.

వృద్ధుల కోసం ప్రత్యేకంగా డిపాజిట్ పథకాలు..

సీనియర్ సిటిజన్స్ కోసం బ్యాంకులు, తపాలా సంస్థలు ప్రత్యేకంగా డిపాజిట్ పథకాలను అమలు చేస్తున్నాయి. సాధారణ ప్రజలు తమ సొమ్మును బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకుంటే 7.2 శాతం వడ్డీని అందిస్తున్నాయి. వృద్ధులకు మాత్రం 7.7 శాతం వడ్డీగా ఇస్తున్నాయి. కొన్ని బ్యాంకులు సీనియర్ సిటిజన్స్‌కు ఎంతో ఆకర్షణీయమైన పథకాలను అమలు చేస్తున్నాయి. సీనియర్ సిటిజన్స్ తాము డిపాజిట్ చేసుకున్న సొమ్ముపై నెలవారి ఖర్చుల కోసం వడ్డీని ప్రతినెలా పొందే అవకాశం కూడా ఉంది. తపాల సంస్థల్లో ఎక్కువ వడ్డీ లభిస్తుండగా బ్యాంకుల్లో మాత్రం కొంత తక్కువ వడ్డీ లభిస్తుంది.

సెల్ఫ్ పెన్షన్ స్కీం..

బ్యాంకు ఖాతాదారులు తమకు వృద్ధాప్య సమయంలో ప్రతి నెలా పింఛన్ లభించే విధంగా సెల్ఫ్ పెన్షన్ స్కీంలలో సభ్యత్వం పొందవచ్చు. యుక్త వయస్సుల్లో ఉన్న సమయంలో ప్రతి నెలా కొంత మొత్తం జమ చేసుకుంటే 50 ఏళ్ల వయస్సు గానీ, 60 ఏళ్ల వయస్సు నిండిన తరువాత ప్రతి నెలా పింఛన్ పొందడానికి అవకాశం ఉంది. ఈ సెల్ఫ్ పెన్షన్ స్కీంలపై బ్యాంకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాయి.

ఆసరా పింఛన్

65 ఏళ్ల నిండిన వృద్ధులకు ప్రభుత్వం ఆసరా పథకం కింద నెలకు రూ.వెయ్యి చొప్పున పింఛన్ అందజేస్తోంది. ఈ పథకం కింద నిజామాబాద్ జిల్లాలో 62,657 మంది, కామారెడ్డి జిల్లాలో 47,684 మంది వృద్ధులకు పింఛన్లు అందుతున్నాయి.





బోధన్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనం



బాన్సువాడలో స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం సేవలందిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

కామారెడ్డిలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనం



మలిసంధ్యల కాంతి

- నిరాదరణకు గురైన పండుటాకులను అక్కున చేర్చుకుంటు
- వృద్ధుల సేవలో తరిస్తున్న స్వచ్ఛంద సంస్థలు
- సామాజిక సేవా కార్యక్రమ

మంచిపనికి రిటైర్మెంట్ ఉండదు

ఆరు పదుల వయస్సులో.. సుమారు 40 ఏళ్ల విధి నిర్వహణ నుంచి పదవీ విరమణ పొందాక ఏం చేయాలో తోచదు. పని లేకపోవడం, తోటి మిత్రులు, సహచరులకు దూరం కావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతుంటారు. ఈ తరుణంలో ఏదో ఒక సేవ చేయాలని, మళ్లీ తమ మిత్రులు, సహచరులతో కలిసి ఏదైనా చేయాలని భావిస్తుంటారు. ఇలాంటి వారి కోసమే ఆవిర్భవించింది తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం. ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాల్లో విశ్రాంత ఉద్యోగ సంఘాలున్నాయి. రెండు జిల్లాల్లో కలిపి ఈ సంఘాల్లో సుమారు 12 వేల వరకు సభ్యులు ఉన్నారు. వీరు సమాజ సేవ కోసం పరితపిస్తున్నారు. నిరంతరం ప్రజా సేవలో తరిస్తున్నారు.

– బోధన్/బాన్సువాడ /కామారెడ్డి అర్బన్

సేవా కార్యక్రమాలే ముఖ్యం



మా సంఘం ప్రధాన లక్ష్యం సేవా కార్యక్రమాలే. ఇది విశ్రాంత ఉద్యోగులందరికీ ఉపయోగపడుతుంది. మా సంఘంలో 770 మంది సభ్యులు ఉన్నారు. విశ్రాంత ఉద్యోగుల్లో ఐక్యత కోసం జిల్లా వ్యాప్తంగా మా సంఘం కృషి చేస్తోంది.

– లోహిత్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, బాన్సువాడ

ఐకమత్యంతో..



విశ్రాంత ఉద్యోగులందరం కలిసి ఐకమత్యంతో సంఘాన్ని బలోపేతం చేసుకున్నాం. సమష్టిగా సమాలోచనలతో ముందుకెళ్తున్నాం. సంఘ సభ్యులు, దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం.

– విఠల్‌రావు, సంఘం అధ్యక్షుడు, బోధన్

రిటైర్డ్ ఉద్యోగులకు అండగా..



రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల సహాయం చేస్తున్నాం. జాతీయ పెన్షన్ దినోత్సవం సందర్భంగా 75 ఏళ్ళు దాటిన సభ్యుడిని గుర్తించి సన్మానిస్తాం. వారి సలహాలు సేకరిస్తాం.

– కె.నర్సింహులు, రిటైర్డ్ ఎంపీడీవో, సంఘం ఉపాధ్యక్షుడు, బాన్సువాడ

ఎంతో ఆనందం..



రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండడం, ఫ్యామిలీ కౌన్సెలింగ్ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉంటుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘ అభివృద్ధికి అందిస్తున్న సహకారం మరవలేనిది.

– భద్రయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు, కామారెడ్డి

పండుటాకులకు చేయూత

వర్ని (బాన్సువాడ): మానవత్వం అంతరించి పోతున్న వేళలో.. అమ్మానాన్నలను నిర్లక్ష్యం చేస్తూ తమ సంతోషమే ప్రధానంగా భావిస్తున్న నేటి రోజుల్లో.. అనాథ వృద్ధులను చేరదీసి కంటికి రెప్పలా కాపాడుతోంది చింతకుంట స్వచ్ఛంద సేవా సమితి. ఓ కానిస్టేబుల్ మదిలో మెరిసిన ఆలోచనకు ప్రతిరూపమే ఈ సంస్థ. వర్ని మండలం చింతకుంట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ మోహన్‌కు బాన్సువాడలో ఒక వృద్ధురాలు రోడ్డు పక్కన చలికి వణుకుతూ దీనావస్థలో కనిపించింది. ఆమె దగ్గరకు వెళ్లి ఆరా తీయగా, ఎవరు లేరని తెలిసింది. చలించి పోయిన మోహన్.. ఇలాంటి వృద్ధులకు అండగా ఉండాలని అనుకున్నాడు. అలా మొదలైందే చింతకుంట స్వచ్ఛంద సేవా సంస్థ. చిన్ననాటి స్నేహితులు, ప్రభుత్వ ఉద్యోగుల సహకారం, గ్రామ పంచాయతీ ప్రోత్సాహంతో శాంతినగర్ కాలనీలో 2012లో నలుగురు అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించారు. వృద్ధాశ్రమ నిర్వహణలో చేయూతనిచ్చేందుకు మరో 21 మంది ముందుకొచ్చారు. ప్రస్తుతం 15 మంది వృద్ధులు తమ శేష జీవితాన్ని ఇక్కడ ఆనందంగా గడుపుతున్నారు.



వృద్ధులకు 'లాలన'

పెర్కిట్(ఆర్మూర్): ఇంటి నుంచి గెంటి వేయబడిన వృద్ధులు కొందరైతే, ఊరు వదిలెళ్లిన పిల్లలతో వెళ్లలేని వృద్ధులు మరికొందరు.. ఇలాంటి వారందరికీ అండగా నిలుస్తోంది లాలన వృద్ధాశ్రమం. చిన్నతనంలో తల్లిదండ్రులను దూరం చేసుకున్న జక్రాన్‌పల్లి వ్యాపారవేత్త గడ్డం రాజారెడ్డి వారి స్మృత్యార్థం దీన్ని స్థాపించాడు. దివంగతురాలైన తన భార్య సుశీల పేరిట ఉన్న స్థిరాస్తుల్ని విక్రయించి, 2008లో అంకాపూర్ శివారులో రూ.2 కోట్ల వ్యయంతో ఈ ఆశ్రమాన్ని స్థాపించాడు. ఆశ్రమంలో 70 దేశీ ఆవులతో గోశాలను ఏర్పాటు చేశాడు. గోశాల నుంచి వచ్చే పాలతోనే వృద్ధులకు పాలు, పెరుగు అందజేస్తారు. ఇక్కడే సేంద్రియ విధానంలో సాగు చేసిన కూరగాయలతో ఆహారాన్ని వడ్డిస్తారు. రాజారెడ్డి సోదరి, విజయ్ విద్యాసంస్థల అధినేత అమృతలతారెడ్డి, మరో సోదరి విజయ ఆశ్రమం పక్కనే సాయి ఆలయాన్ని నిర్మించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం ఆశ్రమంలో కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్, హైదరాబాద్‌కు చెందిన 60 మంది వృద్ధులు ఉంటున్నారు.



ekend

...లో ...రేఖలు



...న్న వృద్ధాశ్రమాలు

...ాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు

మలిసంధ్యలో పండుటాకులకు కొత్త వెలుగులు పంచుతున్నాయి.. అయిన వాళ్లే కాదు పొమ్మంటే అక్కున చేర్చుకొని ఆశ్రయం కల్పిస్తున్నాయి.. అవసాన దశలో ఆసరాగా నేనున్నానంటూ భరోసానిస్తున్నాయి.. జీవిత చరమాంకంలో సరికొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నాయి లాలన వృద్ధాశ్రమం, చింతకుంట స్వచ్ఛంద సేవా సమితి. వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయా సంస్థలు అందిస్తోన్న సేవలపై ప్రత్యేక కథనం..



కళ్లు తెరిపిస్తున్న వృద్ధుల సంఘం

మోర్తాడ్(బాల్కొండ): మలి దశ జీవితంలోనూ తమ హక్కుల కోసం వారంతా ఏకమమయ్యారు. తమకు ఏదైనా అన్యాయం జరిగితే గొంతెత్తి వినిపించడానికి సంఘంగా ఏర్పడి పోరాడుతున్నారు. బిడ్డలకు తల్లిదండ్రుల విలువను గుర్తు చేస్తున్నారు.. మండలంలోని సుంకెట్‌లో 1998లో పురుడు పోసుకున్న వృద్ధుల సంఘం అన్ని గ్రామాలకు విస్తరించేందుకు బాటలు వేసింది. జీవిత చరమాంకంలో పిల్లలు తమను నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదంటూ వృద్ధుల సంఘం బాసటగా నిలుస్తోంది. మొదటగా బద్దం రాజారాం సుంకెట్‌లో వృద్ధుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా వయస్సు మళ్లిన వారంతా ఇందులో సభ్యులే. ఈ సంఘం స్ఫూర్తితో మోర్తాడ్, కమ్మర్‌పల్లి, వేల్పూర్, బాల్కొండ, మెండోరా, ఏర్గట్ల, ముప్కాల్, జక్రాన్‌పల్లి, భీమ్‌గల్, ఆర్మూర్ తదితర మండలాల్లో వృద్ధుల సంఘాలు ఏర్పడ్డాయి. ప్రతి నెలా ఒక నిర్ణీత తేదీన సమావేశమై సంఘం కోసం కొంత నిధిని జమ చేస్తున్నారు. సంఘంలో ఎవరికైనా అన్యాయం జరిగితే సంఘం సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తారు. మహిళలకు సభ్యత్వం లేకపోయినా వారి తరపున పోరాటం చేస్తారు.



వృద్ధాశ్రమాలు ఫోన్‌నంబర్లు

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్) : కన్నవారి నిదారణకు గురైన వృద్ధుల సంరక్షణ కోసం జిల్లావ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయి. ఏటా వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా వృద్ధుల కోసం వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తున్నారు. అవసరమైన వారికి ఆపరేషన్‌లు కూడా ఉచితంగా చేయిస్తున్నారు. జిల్లాకేంద్రంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో గల స్నేహా సొసైటీ, శాస్త్రీనగర్‌లోని ఎస్‌ఎఫ్‌ఎస్ సంస్థ, లయన్స్ క్లబ్, మరో రెండు స్వచ్ఛంద సంస్థలు వృద్ధుల కోసం పనిచేస్తున్నాయి. ఈ సంస్థలు వృద్ధులకు ఉచితంగా ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేసి కంటి ఆపరేషన్‌లు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రతి పదిహేను రోజులకొకసారి చేపడుతున్నాయి. హైదరాబాద్ బ్రాంచ్‌గా ఉన్న హెల్పేజీ అనే సంస్థ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వృద్ధులకు ఉచితంగా వైద్య శిబిరాల ద్వారా పరీక్షలు చేయిస్తుంది.

ఉమ్మడి జిల్లాలో ఉన్న వృద్ధాశ్రమాలు.. ఫోన్‌నంబర్లు

లాలన, అంకాపూర్	99085 23112
మాతృశ్రీ, సారంగపూర్	92474 24999
సాయిగంగా, బోర్గాం సమీపంలో	94400 90119
శారద, కామారెడ్డి శివారులో	98491 05489
ఆలంబన, ముబారక్‌నగర్	
ఎస్‌ఎఫ్‌ఎస్ ఓల్డ్ ఏజ్ హోమ్, శాస్త్రీనగర్	

నందిపేటలోని కేదారేశ్వరాలయంలో వృద్ధాశ్రమాలున్నాయి..



కామారెడ్డిలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనం

వృద్ధులకు వరం.. సీనియర్ సిటిజన్స్ ఫోరం

కామారెడ్డి అర్బన్ (కామారెడ్డి) : వృద్ధాప్యాన్ని ఆనందంగా గడిపేందుకు కామారెడ్డి సీనియర్ సిటిజన్స్ ఫోరం కృషి చేస్తోంది. 161 మంది సభ్యులతో 2014లో ఏర్పాటైన ఈ ఫోరం ప్రధానంగా వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోంది. బాన్సువాడ, ఎల్లారెడ్డి, గాంధారిలలో కూడా ఫోరాలు ఏర్పాటయ్యాయి. వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, చేయూతనిస్తూ ఇవి ముందుకు సాగుతున్నాయి. కామారెడ్డి సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రత్యేక భవనాన్ని నిర్మించుకుంది. అలాగే , రాశీ వనం ఏర్పాటు కోసం అటవీ శాఖతో కలిసి పని చేస్తోందని ఫోరం ప్రధాన కార్యదర్శి రాజన్న తెలిపారు. కలెక్టర్, ఎమ్మెల్యే, దాతల ప్రోత్సాహంతో వైద్య శిబిరాల నిర్వహణ, టెన్త్ విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.



అభివృద్ధి చేస్తున్న రాశీ వనం



రాజన్న
ఫోరం
జిల్లా ప్రధాన కార్యదర్శి



శారద వృద్ధాశ్రమం

ఆధారం లేని వారికి అమ్మగా..

వృద్ధుల సేవలో శారదాదేవి

కామారెడ్డి రూరల్ (కామారెడ్డి) : బంధాలు, బంధుత్వాలు మరిచిపోతున్న నేటి ఆధునిక సమాజంలో ఇంకా మానవత్వ విలువలు ఉన్నాయని చాటుతోందామె. కన్న తల్లిదండ్రులనే కాదనుకున్న తల్లిదండ్రులకు చేయూతనందిస్తూ అమ్మగా మారి వారి ఆలానా పాలనా చూస్తోంది. వారిని చేరదీసి ఆదరిస్తోంది. ఆమె శారదాదేవి.

కామారెడ్డి మండలం క్యాసంపల్లి శివారులో 2004లో ఎస్సీ ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసి వృద్ధులను చేరదీస్తోంది. తాను చిన్నతనంలో అనుభవించిన కష్టాలు మరెవరికీ రాకూడదనే గత 13 సంవత్సరాలుగా కామారెడ్డిలో వృద్ధులకు సేవలందిస్తున్నారు. వయసు మీరిన వారు ఆదరణ కరువైన వారు ఎందరో, అక్కున చేర్చుకునే వారు లేక మధ్యలోనే తనువు చాలించిన సందర్భాలున్నాయి. కుటుంబంలో సఖ్యత లేక కలహాల కారణంగా మనసొప్పక ఇంటి గడప దాటిన వారు ఉంటారు. దిక్కు తోచని స్థితిలో పండుటాకుల ఆకలికేకలు మనకు కనిపిస్తుంటాయి. అలాంటివారిని అక్కున చేర్చుకుని తన ఒడిలో ఆశ్రయమిస్తున్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి వృద్ధులకు తన వంతు సేవలందిస్తున్నారు. ఆదరణ లేని వృద్ధులు ఇందులో ఆశ్రయం పొందుతున్నారు. 25 మంది వృద్ధులతో ప్రస్తుతం ఆశ్రమం కొనసాగుతుంది. దాతల సహకారంతో కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. దాతలు అందించిన విరాళాలతో రెండు పూటల భోజనం, ఇతర అవసరాలు సమకూరుస్తున్నారు. శారదాదేవి సేవలకు మెచ్చి జాతీయస్థాయిలో అవార్డులు వచ్చాయి. గతేడాది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మేంట్ ఇండియన్ సోలిడేరిటీ కౌన్సిల్ పురస్కారాన్ని, ఇటీవల ఇందిరా గాంధీ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.





హక్కులు చట్టాలు

చిన్నారుల ఆలనాపాలనా తల్లిదండ్రులు చూసుకుంటారు. ఆ తల్లిదండ్రులు వృద్ధులైన తర్వాత వారి బాగోగులు ఎవరు చూడాలి...? కన్నవారు నిర్లక్ష్యం చేస్తే వారి పరిస్థితి ఏం కాను...? తమను కని, పెంచి ప్రయోజకుల్ని చేసిన తల్లిదండ్రులను పెద్ద వయసులో ఆదరించి, కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యతను పిల్లలు విస్మరిస్తే ఎలా..? అటువంటి సందర్భాల్లో సీనియర్ సిటిజన్లు తమ హక్కులను కాపాడుకోవాల్సి వస్తుంది. వృద్ధుల సంక్షేమ, ఆలనాపాలనకు సంబంధించి ప్రత్యేక చట్టం ఉంది. వారికంటూ ప్రత్యేక హక్కులున్నాయి. ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

– కామారెడ్డి క్రైం (కామారెడ్డి)

60 ఏళ్లు వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ పొందడం, ఆ తర్వాత వారికి నెలనెలా పింఛను, ఉచిత వైద్య సదుపాయాలు ఉంటాయి. కానీ, మిగిలిన వారి పరిస్థితి ఏంటి...? ఏ రక్షణ లేని వారికి ఆర్థికపరమైన అవసరాలు తీర్చుకోవడం ఎలా..? వృద్ధాప్యంలో విశ్రాంతి లేకుండా ఏదో ఒక ఉద్యోగమో, ఉపాధి అవకాశమో చూసుకోక తప్పని పరిస్థితి ఉంటుంది. వచ్చే ఆదాయం కూడా అవసరాలకు సరిపోకపోవచ్చు. ఆ సమయంలో శారీరక, మానసిక బలహీనతలు, అనారోగ్య సమస్యలతో వైద్య వ్యయాలు పెరుగుతాయి.

ఆదేశాల అమలు

మెయింటేనెన్స్ ట్రైబ్యునల్ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఆ కాపీ ఒక దాన్ని పరిహారం కోరుతున్న వ్యక్తికి ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుంది. ట్రైబ్యునల్ ఆదేశించిన నెలలోపే పరిహారాన్ని డిపాజిట్ చేయాలి. చెల్లించడంలో విఫలమైతే దాన్ని వసూలు చేసేందుకు వారెంట్ జారీ అవుతుంది. గరిష్టంగా నెల లేదా ఆ పరిహారం చెల్లించేంత వరకూ జైలుశిక్షను అనుభవించాల్సి ఉంటుంది. ప్రతీ నెలా పోషణ భత్యం చెల్లించకపోతే మూడు నెలల్లోపే ట్రైబ్యునల్‌ను ఆశ్రయించాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు లేదా పెద్దల సంరక్షణ బాధ్యత కలిగిన వారు ఉద్దేశపూర్వకంగా వారిని వదిలేస్తే రూ.5 వేల జరిమానా లేదా 3 నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉంది.

రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత

అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రభుత్వం నుంచి పాక్షికంగా గానీ, పూర్తి స్థాయిలో గానీ నిధులు పొందుతున్న ఆస్పత్రులలో సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వారి కోసం బెడ్స్‌ను అందుబాటులో ఉంచాలి. ప్రతి జిల్లా ఆస్పత్రిలో వీరి కోసం ప్రత్యేక సదుపాయాలు ఉండాలి. ప్రతి జిల్లాలో కనీసం ఒకటి అయినా వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలి. కనీసం 150 మందికి అది ఆశ్రయం కల్పించే సామర్థ్యం కలిగి ఉండాలి. కేంద్ర ప్రభుత్వం సైతం వృద్ధాశ్రమాల ఏర్పాటుకు రాష్ట్రాలకు కొంత మేర నిధుల సాయాన్ని అందిస్తోంది.

ప్రయాణ రాయితీలు

60 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లకు ఎయిర్ ఇండియా దేశీయ మార్గాల్లో ప్రయాణాలపై 50 శాతం తగ్గింపునిస్తోంది. 60 ఏళ్లు దాటిన పురుషులకు 40 శాతం, 58 ఏళ్లు దాటిన మహిళలకు 50 శాతం రైల్వేచార్జీల్లో రాయితీ ఉంది. అన్ని తరగతుల్లో ఈ సదుపాయం ఉంది. కొన్ని రాష్ట్రాల్లో బస్సు సర్వీసుల్లోనూ రాయితీలు ఉన్నాయి.

ఇతర సదుపాయాలు

బ్యాంకు డిపాజిట్లలో అరశాతం అదనపు వడ్డీ లభిస్తుంది. బ్యాంకుల్లో వడ్డీ ఆదాయం ఏడాదిలో రూ.10 వేలు దాటితే మూలం వద్ద పన్ను కోత అంటూ 10 శాతం మినహాయిస్తుంటారు. పన్ను వర్తించేంత ఆదాయం లేకుంటే సీనియర్ సిటిజన్లు బ్యాంకుకు డిక్లరేషన్ ఇస్తే పన్ను కోత ఉండదు. ఇందుకోసం ఫాం15హెచ్ ఇవ్వాల్సి ఉంటుంది. మిగతా వారికి ఇది ఫామ్ 15జీ. పోస్టాఫీసులో సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌పై అధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నారు. నేషనల్ ఇన్సూరెన్స్ వరిష్ట మెడిక్లెయిమ్ పాలసీని 60,80 ఏళ్ల వయసు వారికి ఆఫర్ చేస్తోంది. ఆస్పత్రి పాలైతే గరిష్టంగా రూ.లక్ష వరకు బీమా కవరేజీ, క్రిటికల్ ఇల్‌నెస్‌లో రూ.2 లక్షల కవరేజీ లభిస్తుంది. ఎల్ఐసీ వరిష్ట పెన్షన్ బీమా యోజన పేరుతో పెట్టుబడిపై 8 శాతం వడ్డీ రేటు ప్రకారం ప్రతీ నెలా పింఛను అందిస్తోంది. ఈ వడ్డీ రేటు పదేళ్ల పాటు స్థిరంగా ఉంటుంది. ఈ సమయంలో వడ్డీ రేట్లు తగ్గినా ఎల్ఐసీ 8 శాతం వడ్డీపైనే పింఛను అందిస్తుంది. ఒకరు ఇందులో గరిష్టంగా 7.5లక్షల వరకు ఇన్వెస్ట్ చేయవచ్చు. 60 ఏళ్లు పైబడ్డ వారు తమ కేసును ప్రాధాన్యమైనదిగా పరిగణిస్తూ విచారించాలని కోర్టుకు లేఖ రాసుకునే అవకాశం ఉంది.

రాజ్యాంగ, చట్ట పరమైన రక్షణ

పని చేసుకునేందుకు, విద్య పొందేందుకు హక్కుంది. ఎటువంటి ఉపాధి లేకపోతే, వయో భారం, అనారోగ్యం వంటి సమస్యలు ఎదురైనప్పుడు ప్రజా సాయం కోరే హక్కులు రాజ్యాంగం ప్రకారం వృద్ధులకు ఉన్నాయి. వయోభారం మీదపడిన తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన నైతిక బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంటుంది. ఈ బాధ్యతలన్నవి ఒక్కో మతంలో ఒక్కో రకంగా నిర్వచించారు.

హిందూ చట్టాలు

హిందువుల్లో తల్లిదండ్రుల సంక్షేమ బాధ్యత సాధారణంగా కుమారులపైన ఉంటుంది. తల్లిదండ్రులు పెద్ద వయసుకు వచ్చి... తమ సొంత అవసరాలను తీర్చుకోలేని స్థితిలో ఉంటే అప్పుడు పిల్లలే వారి సంక్షేమ బాధ్యతను చూడడం తప్పనిసరి. హిందూ అడాప్షన్ అండ్ మెయింటేనెన్స్ యాక్ట్ 1956 కింద తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత పిల్లలపైన ఉంటుంది. కన్నవారి సంరక్షణ బాధ్యత కుమారులకే కాదు, కుమార్తెలపైనా సమానంగానే ఉంటుంది. వారు చూడకపోతే తల్లిదండ్రులు తమ రక్షణ కోసం ఈ చట్టం కింద దరఖాస్తు చేసుకోవచ్చు.

ముస్లిం చట్టాలు

వృద్ధులైన తమ తల్లిదండ్రుల పోషణను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని ముస్లిం చట్టం ముల్లా కూడా చెబుతోంది. కుమారుడు ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదరికంతో బాధ పడుతున్న తల్లిదండ్రులను తప్పకుండా చూసుకోవాలి.

క్రిస్టియన్లు, పార్సీలు

క్రిస్టియన్లు, పార్సీల్లో తల్లిదండ్రుల సంక్షేమానికి సంబంధించి ఎటువంటి వ్యక్తిగత చట్టాలు లేవు. వీరు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కింద తమ సంరక్షణ చూడాలంటూ దరఖాస్తు చేసుకోవచ్చు

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్

1973కు ముందు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కింద తల్లిదండ్రుల సంక్షేమానికి సంబంధించి ఎటువంటి నిబంధన లేదు. 1973లో సెక్షన్ 125ను ప్రవేశపెట్టారు. సీఆర్పీసీ అన్నది లౌకిక చట్టం. అందరికీ వర్తిస్తుంది. అన్ని మతాలు, వర్గాలకూ అమలవుతుంది. కుమార్తెలు (వివాహమైనా సరే) కూడా తల్లిదండ్రుల పోషణను చూడాల్సి ఉంటుంది.

తల్లిదండ్రుల నిర్వహణ, సంక్షేమ చట్టం

తల్లిండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టం కింద కేసుల సత్వర విచారణకు గాను మెయింటేనెన్స్ ట్రిబ్యునల్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఈ చట్టంలోని సెక్షన్ 19 ప్రతీ జిల్లాలో వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయాలని నిర్దేశిస్తోంది. వృద్ధులు ఈ చట్టం కింద, లేదంటే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 125 కింద తమ పోషణ చూడాలని కోరుతూ పిటిషన్ వేసుకోవచ్చు. ఒక వేళ అప్పటికే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కింద కోర్టులో పిటిషన్ వేసుకుని ఉంటే, దాన్ని ఉపసంహరించుకున్న తర్వాతే తల్లిదండ్రుల నిర్వహణ, సంక్షేమ చట్టం కింద క్లెయిమ్ చేసుకునేందుకు ఉంటుంది. ఈ చట్టంలోని క్లాజు 5(1), క్లాజు 4 కింద వృద్ధాప్యంలో అడుగు పెట్టిన వారు మెయింటేనెన్స్ కోరుతూ దరఖాస్తు చేసుకోవచ్చు. 60 ఏళ్లు, అంత కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారందరూ చట్ట ప్రకారం వృద్ధులుగానే పరిగణించబడతారు. ఇక్కడ మెయింటేనెన్స్ అంటే ఆహారం, వస్త్రాలు, నివాసం, వైద్య సాయం.

ఎవరు క్లెయిమ్ చేసుకోవచ్చు?

తల్లిదండ్రులు అంటే... సొంత తల్లిదండ్రులు లేదా దత్తత తీసుకున్న వారు, సవతి తల్లిదండ్రులు. సీనియర్ సిటిజన్లు అంటే 60 ఏళ్లు ఉండాలి కానీ, తల్లిదండ్రులకు ఈ విధమైన వయసు పరిమితి లేదు. ఇంకా ఈ చట్టం కింద తాతలు, బామ్మలు, అమ్మమ్మలు (తల్లి, తండ్రి పేరెంట్స్). 60 ఏళ్లు దాటిన వృద్ధులు కూడా వస్తారు. తాము సొంతంగా పోషణావసరాలను తీర్చుకోలేని వారే ఈ చట్టం కింద మెయింటేనెన్స్ కోరవచ్చు.

మెయింటెనెన్స్ చూడాల్సిన బాధ్యత ఎవరిపై..?

పెద్ద వారైన పిల్లలు, మనవలు, మనవరాళ్లపై సంక్షేమ బాధ్యత ఉంటుంది. పిల్లల్లేని వారు, కనీసం మనవళ్లు, మనవరాళ్లు కూడా లేకుంటే బంధువుల నుంచి మెయింటెనెన్స్ కోరవచ్చు. అయితే, ఆ బంధువు సంక్షేమం కోరుతున్న వ్యక్తి ఆస్తులను కలిగి ఉండాలి. లేదా సంక్షేమం కోరుతున్న వ్యక్తి మరణానంతరం వారి ఆస్తులను వారసత్వంగా పొందే హక్కు కలిగి ఉండాలి. అలాంటి హక్కు కలిగిన వారికే సంక్షేమ బాధ్యత ఉంటుంది. ఒకరి కంటే ఎక్కువ మంది బంధువులు ఇందుకు అర్హులైతే వారందరూ సమాన వాటాగా మెయింటేనెన్స్ భరించాల్సి ఉంటుంది. నెలకు గరిష్టంగా రూ.10,000 చెల్లించాలని ఈ చట్టం చెబుతోంది. సంక్షేమం కోరుతున్న వ్యక్తి అవసరాలను బట్టి ఈ మొత్తం ఆధారపడి ఉంటుంది. సాధారణ జీవనం గడిపేందుకు తోడ్పడడమే మెయింటెనెన్స్ ఉద్దేశ్యం.

ఎవరిని ఆశ్రయించాలి..?

ప్రతీ జిల్లాలో ఉండే మెయింటేనెన్స్ ట్రైబ్యునల్ ముందు దరఖాస్తు ఫైల్ చేసుకోవాల్సి ఉంటుంది. తాము నివసించే జిల్లాలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఎవరైనా ఓ వ్యక్తి తాను స్వయంగా పిటిషన్‌ను దాఖలు చేసుకోలేని స్థితిలో ఉంటే, వారి తరపున ఎవరైనా గానీ, లేదా ఏదైన స్వచ్ఛంద సంస్థ అయినా గానీ మెయింటేనెన్స్ కోరుతూ పిటిషన్‌ను ఫైల్ చేయవచ్చు. లేదా మెయింటేనెన్స్ ట్రైబ్యునల్ తనంతట తానే సుమోటోగా తీసుకుని పరిహారం ఇవ్వాలని ఆదేశించవచ్చు. న్యాయవాదులతో ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించరాదు. పేరెంట్స్ లేదా సీనియర్ సిటిజన్లు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మెయింటేనెన్స్ అధికారి సేవలను పొందవచ్చు.

వ్యాక్సినేషన్‌ను సక్సెస్ చేయాలి


వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంహెచ్‌వో

దోమకొండ(కామారెడ్డి): జిల్లాలో మీజిల్స్ రూబెల్లా (ఎమ్మార్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి మధుశ్రీ వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు, జనగామ ప్రభుత్వ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వ్యాక్సినేషన్‌ను ఆమె పరిశీలించారు. సిబ్బందికి సూచనలిచ్చారు. అన్ని మండలాలు, గ్రామాల్లో వైద్యసిబ్బందితోపాటు ఆశవర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్ల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు. ఆమె వెంట మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

వర్షంలోనూ భక్తజన సందోహం


మాచారెడ్డిలోని చుక్కాపూర్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

మాచారెడ్డి(కామారెడ్డి): భారీ వర్షంలోనూ మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహాస్వామి దర్శనానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. శ్రావణ మాసం చివరి శనివారం ఆయా ప్రాంతాల నుంచి దాదాపు పదివేల మంది వరకు భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పుట్టు వెంట్రుకలు, వాహనపూజలు, శుభకార్యాలను జరిపించారు. ఆలయ కమిటీ చైర్మన్ ప్రభుతో పాటు అర్చకులు శ్రీనివాసచార్యులు, నర్సింహాచార్యులు, పరందామచార్యులు, సంజీవచార్యులు, సిబ్బంది సంతోష్, లక్ష్మణ్‌లు, గ్రామ పెద్దలు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

- ఐటీఐలను పరిశ్రమలకు అనుసంధానం చేయాలి
- మెగా జాబ్‌మేళా ప్రారంభోత్సవంలో కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ


రుణమేళాను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): త్వరలో దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు నైపుణ్య అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నామని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖామంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ మేరకు పీఎం మోడీ రూ.12వేల కోట్లతో ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధిశాఖను ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. కేంద్ర కార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లాకేంద్రంలోని హరిచరణ్ హిందీ మార్వాడీ విద్యాలయంలో మెగా జాబ్, రుణమేళాను ప్రారంభించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఇది ఆరవ జాబ్‌మేలా అనిఅన్నారు. ప్రతి జిల్లాల్లో 3 ఐటీఐలను కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరానన్నారు. నిజామాబాద్ ఐటీఐకి ప్రత్యేకమైన నిధులు కేటాయించే ప్రయత్నం చేస్తామన్నారు. 3 డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలను తెలంగాణలో ఏర్పాటు చేస్తామన్నారు. వరంగల్, కరీంనగర్‌లో మోడల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌ను ఏర్పాటు చేస్తామన్నా రు.

సెప్టెంబర్ 17న జెండాలు ఎగరేయాలి..

జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నామన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్ షా 10, 11, 12తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నారన్నారు. చీఫ్ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే కపిలవాయి దిలీప్ మాట్లాడుతూ తెలంగాణలో 75వేలమంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని,15వేలమందికి ఉద్యోగాలిచ్చామన్నారు. నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో ప్రతిఒక్కరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు రుణపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన స్వాగతం పలికారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పల్లె గంగారెడ్డి, ఆలిండియా బీడీ వెల్ఫేర్ ఫండ్ వైస్‌చైర్మన్ లోక భూపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, నాయకులు కోటపాటి నర్సింహంనాయుడు, ధన్‌పాల్ సూర్యనారాయణ, టక్కర్ హన్మంత్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, అమృతలత, గీతారెడ్డి, అల్జాపూర్ శ్రీనివాస్, ఆలూరు గంగారెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేష్, శివరాజ్, గద్దె భూమన్న, తారక్ వేణు, లీడ్‌బ్యాంక్ మేనేజర్ సురేష్‌రెడ్డి,మేనేజర్లు అచ్యుత్‌రెడ్డి ఉన్నారు.

పథకాలను ప్రజలకు వివరించాలి

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): ఉమ్మడి జిల్లాలో రోడ్లు, కమ్యూనికేషన్ రంగాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని మంత్రి బండారు దత్తాత్రేయ అధికారులకు ఆదేశించారు. ప్రగతిభవన్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లు సత్యనారాయణ, రవీందర్‌రెడ్డితో కలిసి సమీక్షించారు. ఉపాధిహామీ, పెన్షన్‌లకు నగదు కొరత వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఇరు కలెక్టర్లరు మంత్రికి తెలుపగా ఆర్‌బీఐతో మాట్లాడతానన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేసి పంపితే కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందన్నారు. 413కి.మీ రోడ్డుకు నిధుల మంజూరు కృషి చేస్తామని మంత్రి అన్నారు. కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో దాతలు వికలాంగులకు, బాలికలకు సహాయం చేయాలని, బాలికలకు న్యాప్‌కిన్స్‌ను ఉచితంగా ఇవ్వాలన్నారు. కేంద్ర అధికారి యుగంధర్, భూపతిరెడ్డి, ఆయా శాఖల అధికారులున్నారు.

● కురిసింది వాన..

శనివారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆనందాన్ని తెచ్చింది. నిజామాబాద్ నగరంలోని శివారు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీళ్లు చేరాయి. నగరంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. అలాగే కామారెడ్డి పట్టణంలోనూ రోడ్లు కనిపించనంత వర్షం కురిసింది. బాల్కొండ, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్‌లోనూ భారీగా వర్షం కురిసింది.


బాల్కొండలోని వేల్పూర్‌లో రోడ్డుపై నీరు


కామారెడ్డిలోని కాలనీల్లో జలమయమైన రోడ్లు


కామారెడ్డి పట్టణంలో జోరువాన


నిజామాబాద్ నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డుపై నిలిచిన వర్షం నీరు


నందిపేటలోని బస్టాండ్ వద్ద జలమయం


బోధన్ బస్టాండ్‌లోకి చేరిన నీరు


నిజామాబాద్‌లోని కోజాకాలనీలో ఇళ్లలోకి చేరిన నీరు


ఇందల్‌వాయిలోని నల్లవెల్లిలో..



వెండితెర

నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

ఫిదా
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

లై
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

డీజేలను నిషేధించాం



భిక్కనూరులో మాట్లాడుతున్న ఎస్సై రాంబాబు



మాచారెడ్డిలో మాట్లాడుతున్న ఎస్సై నరేశ్

భిక్కనూరు: ప్రజలు శాంతియుతంగా పండుగలను జరుపుకోవాలని భిక్కనూరు ఎస్ఐ రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గణేష్ మండపాల వద్ద పేకాట ఆడిన మద్యం సేవించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జడ్పీటీసీ నందరమేశ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్ భూమయ్య, యాదయ్య తదితరులున్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి..

మాచారెడ్డి: డీజేలపై నిషేధం ఉన్నందున గణేశ్ మండళ్ల నిర్వాహకులు గణేశ్ ఉత్సవాల్లో డీజేలను ఏర్పాటు చేయవద్దని మాచారెడ్డి ఎస్సై జి.నరేశ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని శివబాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ ఉత్సవాలను కలిసికట్టుగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. గణేశ్ మండళ్ల నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్ కోసం అనుమతి తీసుకుని వాడాలని మాచారెడ్డి ట్రాన్స్‌కో ఏఈ రాజు సూచించారు డిప్యూటీ తహసీల్దార్ శాంత తదితరులున్నారు.

ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



కామారెడ్డి క్రైం: కామారెడ్డి జిల్లాకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఆయన జన్మదినం సందర్భంగా కలిశారు. ఆయనను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పున్నరాజేశ్వర్, పట్టణ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన సిద్ధరామేశ్వరాలయం



ఆలయానికి ఇత్తడి దీపపు ప్రమీదలను అందజేస్తున్న దృశ్యం

భిక్కనూరు: సిద్ధరామేశ్వరాలయం శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. వేవకుజామున నుంచే భక్తులు ఆలయానికి వచ్చి పూజలు చేశారు. వేదబ్రాహ్మణులు సిద్ధగిరిశర్మ, రామగిరిశర్మ, రాజేశ్వరశర్మ, నవీన్‌శర్మ భక్తుల చేత స్వామివారికి అభిషేకాలు చేశారు. అన్నదానం చేశారు.

ఇత్తడి దీప ప్రమిదల బహూకరణ

ఆలయానికి మెదక్ జిల్లా అవుసులపల్లికి చెందిన ప్రమీల–రాజులు దంపతులు ఇత్తడి దీపకాంతి ప్రమిదలను శనివారం బహుకరించారు. రూ.12వేలు విలువ చేసే ప్రమిదలను ఆలయానికి సమర్పించుకున్నారు. భక్తకమిటీ ప్రతినిధులు తాటిపాముల లింబాద్రి, జనార్ధన్‌రెడ్డి, ఈఓ శ్రీధర్, సిబ్బంది లక్ష్మణ్, లక్ష్మీనారాయణలు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



భిక్కనూరులో ఫొటోగ్రాఫర్స్‌ను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

భిక్కనూరు: మండలకేంద్రంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్‌లో ప్రపంచపోటోగ్రాపీ దినోత్సవంను లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మండలకేంద్రానికి చెందిన ముగ్గురు పోటోగ్రాపర్లు, కుర్రిలింబాద్రి అజ్జె వికాస్, ఆసం శ్రీహరిను పూల మాలలతో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి,ప్రధానకార్యదర్శి బూర్ల రేణుకుమార్, కోశాధికారి పురాం రాజమౌళి, చైతన్య విద్యానికేతన్ ప్రిన్సిపాల్ అశోక్‌యాదవ్‌లు తదితరులు పాల్గోన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం



భిక్కనూరులో మొక్క నాటుతున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

భిక్కనూరు: ప్రభుత్వం తలపెట్టిన హరితహారం పథకంలో లయన్స్‌క్లబ్ సేవలు అందిస్తుందని భిక్కనూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నక్షత్ర ఎన్‌క్లేవ్‌లో వెయ్యి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రతిఏటా 10 మొక్కలను నాటడంతో వాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి భూర్ల రేణుకుమార్, యూత్ క్లబ్ అధ్యక్షుడు సిరాజుల్లాఖాన్, ప్రతినిదులు, శ్యాంగోపాల్‌రావు, పంపరి శ్రీనివాస్, పెర్క రమేష్, తక్కళ్ల రవీందర్‌రెడ్డి, నాగార్తి భూంరెడ్డిలు పాల్గొన్నారు.

గురుకులాల సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న అరుణ్

కామారెడ్డి క్రైం: జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురుకులాలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. ఎన్నో గురుకులాలు అద్దెభవనాల్లోనే కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గణేశ్, కార్యదర్శులు సురేష్‌నాయక్, రవికుమార్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

రామేశ్వర్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం



తక్కళ్ల నర్సారెడ్డి

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తక్కళ్ల నర్సారెడ్డి, గౌరవ అధ్యక్షునిగా పైళ్ల రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా పెద్దొల్ల రమేశ్‌రెడ్డి, ఏలేటి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగర్తి మధుసుధన్ రెడ్డి, కోశాధికారి కందడి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శులుగా జిల్లెల పెద్ద రాజిరెడ్డి, చేపూరి వెంకటి, కుడిక్యాల ఏక్‌నాథ్, సలహాదారులుగా బద్దం అమర్‌సేనారెడ్డి, సామ సాయిరెడ్డి, పెరుక సిద్దిరాములు, కడారి రమేశ్, ఏనుగు భూపతిరెడ్డిలు ఎన్నికయ్యారు.

ఇంటర్వ్యూ

సుధాకర్‌రెడ్డి
తహసీల్దార్
అంశం : రెవెన్యూ రికార్డుల పరిశీలన



భిక్కనూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోని భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సరిచేస్తున్నామని భిక్కనూరు తహసీల్దార్ సుధాకర్‌రెడ్డి అన్నారు.

- భిక్కనూరు మండలంలో రెవెన్యూ రికార్డులు చాలావరకు సక్రమంగా లేవని ఆరోపణలు ఉన్నాయి.
- గతంలో పని చేసిన కొందరూ పూర్తి స్థాయిలో పనిచేయకపోవడం వల్ల రెవెన్యూ రికార్డులు కొంత అస్తవ్యస్తంగా ఉన్నాయి. వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకున్నాం. మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి వారి పాస్ పుస్తకాలతో రికార్డులను పరిశీలించి వెంటనే సరిచేస్తున్నాం.
- మండలంలో ఎంతమంది రైతులు ఉన్నారు. ఇప్పటివరకు ఎంతమంది రైతుల భూములను సర్వే చేశారు.
- మండలంలో 11,500 రైతులు ఉన్నారు. మండలంలోని లక్ష్మీదేవునిపల్లి, అంతంపల్లి, రామేశ్వర్‌పల్లి, ర్యాగట్లపల్లి, గుర్జకుంట, మల్లుపల్లి గ్రామాల్లోని రైతులందరి పాసుపుస్తకాలతో రికార్డులను పరిశీలించి విచారణ నిర్వహించి సరిచేశాం.
- కొత్తగా ఏ యే గ్రామాల్లో మీ సేవా కేంద్రాలను ఏ ర్పాటు చేయనున్నారు.
- భిక్కనూరు, జంగంపల్లి గ్రామాల్లో మీ సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయి. రామేశ్వర్‌పల్లి, బస్వాపూర్, పెద్దమల్లారెడ్డి, బస్వాపూర్ గ్రామాల కోసం నోటిఫికేషన్ జారీచేస్తాం.
- మండలంలో వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఏమి చర్యలు తీసుకుంటున్నారు.
- భిక్కనూరు,జంగంపల్లి,తిప్పాపూర్, పెద్దమల్లారెడ్డి గ్రామాలు మినహా మండలంలో అన్ని గ్రామాల్లో 100శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. ఈ నాలుగు గ్రామాల్లో ఈనెలాఖరు వరకు తప్పనిసరిగా మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు అధికారులతో స్పెషల్ డ్రైవ్‌లను చేస్తాం.

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బదౌనీ
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతూహల
3) మానస కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భాగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) ఠుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిత్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్టా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమత్ 2) చరమ
3) దద్రిక 4) అధివన

51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇట్నేషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్తూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబర స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(½)} + (9)^{(½)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these

7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March
b) March, April
c) April, May
d) January, February
e) None of these




IBPS RRB Special
Quantitative Aptitude

9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{½} + 9^{½} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
156 + ? + 26 = 252
? = 70 ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
? = 15811 ≅ 15810 ***Ans: a***

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
∴ ? = 8–5 ⇒ 3 ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
8 × 86 = ? + 181
688 = 181 + ?
? = 507 ≅ 505 ***Ans: b***

6. In April:
$= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal. ***Ans: d***

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
= 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250
Ans: c


12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$ ***Ans: b***

13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
≅ 32% ***Ans: a***

14. Required average
$= \frac{200+250+100+350+400+500}{6}$
$= \frac{1800}{6} = 300$ ***Ans: e***

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 ***Ans: d***

17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***

21. P —— 110km —— Q
8am → 40kmph   10am ← 50kmph

Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m. ***Ans: c***

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



కనుక్కోండి


పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



మీకు తెలుసా?


ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది



అంకెలు కలపండి.. రంగులు వేయండి





గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

మానవత సదన్‌కు టీఎన్జీవోస్ సహకారం



ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

నిజామాబాద్ నాగారం(నిజామాబాద్ అర్బన్): మానవత సదన్ చిన్నారులకు తాము అండగా ఉంటామని టీ ఎన్జీవోస్ నాయకులు ముందుకొచ్చారు. బదిలీపై వెళ్లిన కలెక్టర్ యోగితారాణా స్ఫూర్తితో సదన్ చిన్నారుల సంరక్షణకు తమ వంతు సహకారమందిస్తామని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అన్నారు. ఈ మేరకు శనివారం ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డిని శనివారం సాయంత్రం ఆయన చాంబర్‌లో టీఎన్జీవోస్ నాయకులు కలిసి లిఖితపూర్వక హామీ పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ యోగితారాణా స్ఫూర్తితో జిల్లాస్థాయి అధికారులు ప్రతి నెలా రూ.1000, టీఎన్జీవోస్ ఉద్యోగులు రూ. 500, నాలుగో తరగతి ఉద్యోగులు రూ.200 చొప్పున స్వచ్ఛందంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరిపల్లి సతీష్‌రెడ్డి, నగర అధ్యక్షులు సుమన్‌కుమార్, రెవెన్యూ సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

22న మంత్రి జూపల్లి పర్యటన

సాక్షి, కామారెడ్డి: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావ్ ఈనెల 22న కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. 22న ఉదయం 10 గంటలకు భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి భిక్కనూరు మండల కేంద్రానికి 10.30 గంటలకు చేరుకుని పంచాయతీ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం అక్కడ నిర్వహించే గ్రామజ్యోతి, గ్రామసభలో మంత్రి పాల్గొని ప్రసంగిస్తారు. 12.30 గంటలకు భిక్కనూరు నుంచి బయలుదేరి కామారెడ్డి పట్టణంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ భవనాన్ని మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో పాల్గొని, అక్కడే నిర్వహించే బహిరంగ సభలో మంత్రి ప్రసంగిస్తారు. మధ్యాహ్న భోజనం అనంతరం 3 గంటలకు పార్శిరాములు కల్యానమంటపంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై అధికారులతో సమీక్షిస్తారు. కార్యక్రమాలు ముగిసిన అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళతారు.

24న కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కోర్సుకు కౌన్సెలింగ్

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి) : పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలగా ఉన్న కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కోర్సులో మిగిలిపోయిన సీట్లకు ఈనెల 24న ఉదయం 10.30 నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కామారెడ్డి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మహేందర్ ఒక ప్రతిక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ ఎంసెట్ పరీక్షలో అర్హత సాధించిన వారు ఈ కౌన్సెలింగ్‌కు హాజరుకావచ్చని వివరాలకు http://tsvu.nic.in, ఫోన్ నెంబర్ 08468–220993 ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

మొక్కలతోనే భవిష్యత్తు

కలెక్టర్ సత్యనారాయణ



మొక్క నాటుతున్న కలెక్టర్ సత్యనారాయణ

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మొక్కలు మానవులకు ఎలాంటి స్వార్థం లేకుండా ఫలాలను ఇస్తాయని, వాటితోనే భవిష్యత్తు అని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కలు కాపాడుకోవాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మొక్కలు ఎలాగైతే ఎలాంటి స్వార్థం లేకుండా ఫలాలను ఇస్తాయో, మానవుడు కూడా నిస్వార్థంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావ్, తహశీల్దార్ అమీన్‌సింగ్, ఎంఈవో యోసెఫ్, ప్రిన్సిపాల్ బానుమతి, ఏపీవో శృతి, టీఏలు జగదీశ్వర్ రెడ్డి, ఎఫ్‌ఏ అశోక్, అధ్యాపకులు రాజశేఖర్, రాజేందర్, లింగమయ్య, పీడీ ప్రవీణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



నాయీబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి పోచారం

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ) :

కులవృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నాయీబ్రాహ్మణ సంఘంలో నిర్వహించిన సంత్‌సేనా మహారాజ్ ఉత్సవాలకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవుడిని భక్తుడు ఎలా పూజిస్తాడో దేవుడు కూడా వారికి అలా అనుగ్రహిస్తాడని, విఠలేశ్వరుడి శిష్యుడు ఈ సంత్ సేనా మహారాజ్ అని గుర్తు చేశారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా, కాళేశ్వరం ప్రాజెక్టుతో నీటి సమస్య పరిష్కారం, వచ్చే ఖరీఫ్ నుంచి వ్యవసాయానికి రూ. 4వేల నగదు జమ చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఉన్న 18 ఏళ్లు నిండిన 7లక్షల 60 వేల మంది గొల్ల, కుర్మ కులస్తుల్లో 40వేల మంది ఉద్యోగులు ఉన్నారని, మిగితా వారికి రెండు విడతల్లో గొర్రెలను పంపిణీ చేస్తున్నామన్నారు. నాయీబ్రాహ్మణులు సెలూన్లు ఏర్పాటు చేసుకునేందుకు రూ.లక్ష వరకు సబ్సిడీపై అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాబార్డు కింద రూ.1,000 కోట్లు కేటాయించామని, అందులో ఒక్కో కులానికి రూ.250 కోట్లు కేటాయించనున్నట్లు ఆయన వివరించారు. పాత బాన్సువాడ నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ భవనం అదనపు గది కోసం రూ.5లక్షలు, ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి అన్నారు. సర్పంచి వాణి, నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు శివరాం, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, నాయకులు ఎజాస్, గంగాధర్, అంజిరెడ్డి, మోహన్‌నాయక్ తదితరులున్నారు.

వరుణయాగంతోనే విస్తారంగా వర్షాలు

బీర్కూర్ (బాన్సువాడ) : ఇటీవల బీర్కూర్ తిరుమల తిరుపతి కొండపై వరుణయాగం నిర్వహించడంతోనే రాష్ట్రంలో విస్తరంగా వర్షాలు కురుస్తున్నాయని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రావణ మాసం చివరి రోజు తిరుమల తిరుపతి దేవస్థానంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రిగా తాను టీటీడీలో చేసిన యాగం ప్రతిఫలంగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని అన్నారు.

సీఎంకు అవార్డు రావడం హర్షణీయం

రైతన్నల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న సీఎంకు అవార్డు దక్కడం హర్షనీయమని మంత్రి అన్నారు. పోచారం సురేందర్‌రెడ్డి, నాయకులు ద్రోణవల్లి సతీష్, అప్పారావు, శ్రీనివాస్, అశోక్, ఆలయ మేనేజర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి

తండ్రికి తగ్గ తనయ

- జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా విజయలక్ష్మి
- తండ్రి వెంకటయ్యకు 1980లో అవార్డు..



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ఉపాధ్యాయురాలు నునుగొండ విజయలక్ష్మికి ఈ ఏడాదికి జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయ్యారని ఆమె కుటుంబసభ్యులు తెలిపారు. ఈమేరకు తమకు కేంద్ర మానవ వనరుల శాఖ పాఠశాల విద్యావిభాగం ఉత్తర్వులు అందాయన్నారు. ఇంటర్ వరకు పట్టణంలో విద్యాభ్యాసం పూర్తిచేసి ఉపాధ్యాయురాలిగా ఇక్కడే ఉద్యోగపర్వాన్ని ప్రారంభించిన ఆమె ప్రస్తుతం నిజామాబాద్‌లోని కులాస్‌పూర్ పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన ఆమె 2011–12కు గాను రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కూడా ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న ఉ పాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఆమె రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.

తండ్రి చూపిన మార్గంలో..

ఈ విద్యాసంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రాష్ట్రపతి అవార్డును అందుకోబోతున్న విజయలక్ష్మి తండ్రి నునుగొండ వెంకటయ్య కూడా 1980లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి అవార్డును అందుకున్నారు. తండ్రి చూపిన మార్గంలో ఆమె పయనిస్తున్నారు.

విజయలక్ష్మితో 'సాక్షి' ఇంటర్వ్యూ

● జాతీయస్థాయిలో అత్యున్నత పురస్కారమైన రాష్ట్రపతి అవార్డును పొందడాన్ని ఎలా ఫీలవుతున్నారు.

■ విద్యార్థుల అభివృద్ధి కోసం నేను చేసిన కృషిని ప్రభుత్వం గుర్తించినందుకు ఆనందంగా ఉంది.

● అత్యున్నత పురస్కారం సాధించడానికి మీరు చేసిన పరిశ్రమ, కృషి ఏమిటి?

■ 2011లో నేను కులాస్‌పూర్ పాఠశాలకు బదిలీపై వచ్చినప్పుడు తక్కువ సంఖ్యలో ఉన్న విద్యార్థుల సంఖ్య నన్ను చాలా బాధ కలిగించింది. గ్రామంలో బడి ఈడు పిల్లలు పలు రకాల పనులు చేస్తూండటం గమనించి వారి తల్లిదండ్రులతో కౌన్సిలింగ్‌లు నిర్వహించాను. నేను చేస్తున్న పనికి గ్రామస్తులు సహకరించడంతో గ్రామంలో బాలకార్మికులన్న వారు లేకుండా చేయగలిగాను. స్థానిక పెద్దల సహకారం తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల సంఖ్య 400కు చేరింది. ఇది రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు కల ప్రాథమిక పాఠశాలగా రికార్డు అందుకుంది..

● విద్యార్థుల అభివృద్ధికి ఏ విధంగా కృషి చేశారు?

■ చిన్నారి విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగేలా బోధించడం ద్వారా వారిని పాఠశాల బాట పట్టేటట్లు చేసింది. మూస పద్ధతులలో కాకుండా స్థానికంగా దొరికే విత్తనాలు, క్యారంబోర్డు, తదితర అంశాలతో పాఠ్యాంశాలను బోధించడం చిన్నారులకు బాగా నచ్చింది..

● మీ కృషి వెనక మీ కుటుంబ సభ్యుల, గ్రామస్తుల సహకారం ఎంత వరకు ఉంది.

■ నేను సాధించిన ఈ విజయం వెనక మా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం నిజంగా అభినందనీయం. నా పదవీకాలంలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేయడానికి మా కుటుంబ సభ్యులు ఎంతో సహకరించారు. గ్రామస్థులు ముందుకు వచ్చి 14 లక్షలను సేకరించిన భవన నిర్మాణానికి సహకరించారు.

● రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయిన మీ తండ్రి వెంకటయ్య గారి అనంతరం మీరు కూడా అవార్డు రావడంపై...

■ మా తండ్రి గారు చూపిన బాట లోనే నడవడం కారణంగానే ఆయన తర్వాత నేను కూడా రాష్ట్రపతి అవార్డును పొందగలగడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన ఆశీస్సులతోనే ఈ ఘనత సాధించాను.

హలో సాక్షి..
బాన్సువాడ టౌన్ : 94402 11363,
బాన్సువాడ : 99519 07862,
బీర్కూర్ : 97053 46569





ఫొటో పంపినవారు: కిరణ్‌కుమార్

బాన్సువాడ: మండలంలోని బోర్లం క్యాంప్‌లో మురికి కాలువలు అపరిశుభ్రంగా తయారయ్యాయి. ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు మొలిచాయి. వీటిని జీపీవారు తొలగించలేకపోతున్నారు. అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862
9705346578

అర్హులందరికీ 'డబుల్' ఇళ్లు

- రోహిదాస్ భవనానికి రూ.10లక్షలు
- మంత్రి పోచారం



టీఆర్‌ఎస్‌లో చేరిన వారితో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ టౌన్:

పట్టణంలోని పాత బాన్సువాడ రోహిదాస్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం బాన్సువాడకు చెందిన రోహిదాస్ కులస్తులు 300 మంది కాంగ్రెస్, టీడీపీ నుంచి మంత్రి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి మాట్లాడుతూ అర్హులైన రోహిదాస్ కులస్తులకు డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేస్తానన్నారు. అందరూ కలిసి ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినందుకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. సంఘం అధ్యక్షుడు మోచి అశోక్, ఉపాధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి వినయ్, సలహాదారులు బల్‌రాం, జయరాం, నాగభూషణం, మోహన్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత..

2016–17లో పదో తరగతిలో ప్రతిభ చూపిన పది మంది విద్యార్థులకు లతీఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో మంత్రి పోచారం నగదు అంతజేశారు. రెడ్డి సంఘంలో మంత్రి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు జర్నలిస్ట్ లతీఫ్‌ను అభినందించారు. పేద విద్యార్థులకు ఏటా అందించడం హర్షణీయమన్నారు. అగ్రికల్చర్ కోర్సులో వచ్చే ఏడాది సీట్లు భర్తీ చేయనున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.వేయి చొప్పున నగదు అందజేశారు. టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు లతీఫ్, ఎంఈవో నాగేశ్వర్‌రావు, నాయకులు అలిమోద్దీన్‌బాబా, అంజిరెడ్డి, గంగాధర్, కృష్ణారెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సాయిరెడ్డి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

వైభవంగా సంత్‌సేన మహరాజ్ పుణ్యతిథి



మద్నూర్‌లో భజనలు చేస్తున్న వార్కారులు

మద్నూర్: మండల కేంద్రంలోని మల్లేశ్వర ఆలయంలో శనివారం నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సంత్‌సేన మహరాజ్ పుణ్యతిథిని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, వార్కారులు భజనలు చేశారు. నాయీబ్రాహ్మణుల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్‌సేన మహరాజ్ పుణ్యతిథిని ఏటా వైభవంగా నిర్వహిస్తామని ఆ సంఘం మండల అధ్యక్షుడు మంగళి బాలు తెలిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. నాయీబ్రాహ్మణులు మనోజ్, గణపతి, అశోక్, హన్మాండ్లు ఉన్నారు.

ఇబ్బందులు రాకుండా చర్యలు

జుక్కల్: వైద్య సేవల్లో ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతిసుభా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేశారు. అక్కడ పని చేస్తున్న వైద్యుడు మోహన్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆస్పత్రి నిర్వహణపై ఆరా తీశారు. ఏఎన్‌ఎం వివరాలు, ఆస్పత్రిలో స్టాఫ్ నర్సుల పనితీరును గమనించానరు. జూలై నుంచి శుక్రవారం వరకు 32 ప్రసవాలు జరిగినట్లు సిబ్బంది వివరించారు. కేసీఆర్ కిట్‌ల పంపిణీపై ఆమె డీఎంహెచ్‌వోకు ఫోన్‌లో సమాచారం అందించారు. వైద్యాధికారి నియామకంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సిబ్బంది కొరత తీవ్రత కారణంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఆర్‌బీఎస్‌కే వైద్యుడు హరీష్, ఫార్మసిస్ట్ రఘునాథ్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

డీఎస్‌ఈ కార్యాలయ ముట్టడికి మద్దతు



తాడ్కోల్‌లో మాట్లాడుతున్న టీటీఎఫ్ సభ్యులు

బాన్సువాడ టౌన్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాంగ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన డీఎస్‌ఈ కార్యాలయ ముట్టడికి టీటీఎఫ్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, అంజయ్య అన్నారు. శనివారం వారు తాడ్కోల్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ఉన్నత చదువులకు సంబంధించిన జీవో నంబర్ 342ను యాథాతదంగా అమలు చేయాలన్నారు. జీవోకి అడ్డంకిగా ఉన్న మెమో నంబర్ 26559ను రద్దు చేయాలని, సమైఖ్య రాష్ట్రంలో వెలువడిన ఉత్తర్వులను స్వరాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. సమావేశంలో టీటీఎఫ్ ఉపాధ్యాయులు సురేందర్, శ్రీనివాస్, కే. శ్రీనివాస్, సాయిలు, శ్రీనివాస్‌రావు, మచ్చేందర్ పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించనివారికి నోటీసులు

నిజాంసాగర్: మండలంలోని తున్కిపల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతూ శనివారం పలు కుటుంబాలకు పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చారు. తున్కిపల్లి జీపీలోని తున్కిపల్లి, తుర్కపల్లి, తున్కిపల్లి తండాలోని పలువురికి మరుగుదొడ్లు మంజూరయ్యాయి. ఒక్కొక్క మరుగుదొడ్డికి ప్రభుత్వం రూ.12 వేలు కేటాయించినా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడం లేదు. ఈనెలాఖరులోగా ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు సంపూర్ణ పారిశుధ్యానికి అందరు సహకరించాలన్నారు. పంచాయతి కార్యదర్శి క్యాకప్ప, ఈజీఎస్ ఎఫ్ఏ ప్రకాష్, ఐకేపీ సీఏ స్వరూప ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఆలయాల్లో శ్రావణ శనివారం సందడి





బీర్కూర్: వేంకటేశ్వరాలయంలో భక్తుల క్యూ, బాన్సువాడటౌన్: ఆది బసవేశ్వరాలయంలో పూజలు

బీర్కూర్: శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా మండలంలోని ఆలయాలు భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంగా భాసిల్లుతున్న శ్రీవేంకటేశ్వర, శివాలయం, హనుమాన్ ఆలయాల్లో చుట్టూపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

మంత్రి ప్రత్యేక పూజలు..

శ్రీవేంకటేశ్వర ఆలయంలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయంలో పూజలు చేసి మంత్రికి తీర్థ ప్రసాదాలు అందించారు. పూజలు చేసి పంటలు బాగుండాలని, రైతుల ఇంట సిరిసంపదలు కలుగాలని మంత్రి మొక్కుకున్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

బాన్సువాడ టౌన్: శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకుని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. మండలంలోని బోర్లం ఆది బసవేశ్వర ఆలయం, మొండి బసవన్న ఆలయం, సోమలింగేశ్వర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బాన్సువాడ చుట్టు పక్కల గ్రామాల, మండలాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆది బసవేశ్వరుడికి పూజలు చేశారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారు.

హనుమాన్ ఆలయంలో అన్నదానం

నిజాంసాగర్: మండలంలోని గున్కుల్ గ్రామ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు ఆంజనేయస్వామికి మొక్కులు చెల్లించారు. నెల రోజుల పాటు ప్రతి రోజు భజనలు, సంకీర్తనలు చేసిన కళాకారులు ఆలయంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీనివాస్‌రెడ్డి హనుమాన్ గురుస్వామి, శ్రీనివాస్‌గౌడ్ స్వామి, అంజిరెడ్డి, రాజు, మహేశ్, ప్రవీణ్, వెంకట్రాంరెడ్డి ఉన్నారు.

గడి హనుమాన్ ఆలయంలో..

పిట్లం: మండల కేంద్రంలోని గడి హనుమాన్ ఆలయంలో శనివారం మండల కేంద్రానికి చెందిన కొండ మశ్చేందర్, హేమలత భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బసంత్, భుమయ్య, లక్ష్మణ్, దేవేందర్, రమేష్, సంపత్ రెడ్డి ఉన్నారు.



పిట్లం: హనుమాన్ ఆలయంలో అన్నదానం

లోకల్ వాయిస్

ఉర్దూ మీడియం లెక్చరర్లను నియమించాలి



బాన్సువాడ: బాన్సువాడలోని జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియంలో లెక్చరర్లు లేక విద్యార్థులు తీవ్ర అవస్థల పాలవుతున్నారు. ఇప్పటి వరకు ఒక్క లెక్చరర్ నియామకం జరగలేదు. సిలబస్ కూడా ప్రారంభం కాలేదు. విద్యార్థులు కళాశాలకు వచ్చి వెళ్లి పోతున్నారు. వెంటనే కాంట్రాక్ట్ లెక్చరర్లను నియమించాలి. –షేక్ అక్బర్, వార్డు సభ్యుడు



హలో సాక్షి..
నిజాంసాగర్ : 97053 46578,
జుక్కల్ : 94924 77702,
బిచ్కుంద : 97053 46574
మద్నూర్ : 97053 46572,
పిట్లం : 9912740786

వెండితెర



బాన్సువాడ

ఫిదా :
మహేశ్వరి (బాన్సువాడ)
జయ జానకి నాయక: వెంకటేశ్వర 11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

ఫిదా : పరమేశ్వరి (బిచ్కుంద),
ఫిదా : వెంకటేశ్వర(పిట్లం) 11.15, 2.15, 6.15, 9.15

డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదలకు వరం

పిట్లం:

రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూంల నిర్మాణం పేదలకు వరంగా మారిందని ఏమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. శనివారం మండలంలోని చిన్నకొడప్‌గల్, పిట్లంలో ఏమ్మెల్యే, ఎంపీ బీబీ పాటిల్ ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. అనంతరం ఏమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పక్కా ఇళ్లు ఇవేనన్నారు. నియోజక వర్గానికి మొదటి విడత ఆరు వందలు, రెండో విడతలో వెయ్యి డబుల్ బెడ్‌రూంలను మంజూరు చేసిందన్నారు. పిట్లంలో 160, చిన్నకొడప్‌గల్‌లో 50 ఇళ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టి ఆదుకున్నారన్నారు. జెడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్‌రాం రెడ్డి, సర్పంచ్‌లు గంగారాం, అంజలి, ఎంపీటీసీలు జగదీశ్, శోభ, కోఆప్షన్ కరీం, నాయకులు రమేశ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నవీన్, బాబుసింగ్ పాల్గొన్నారు.



శిలాఫలకం ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

Zone Guide

రేపు పలు గ్రామాల్లో ఎమ్మార్ వ్యాక్సిన్

నిజాంసాగర్: మండలంలోని తున్కిపల్లి, గాలీపూర్, తున్కిపల్లితండా, ముగ్ధంపూర్, సింగితం, శేర్‌ఖాన్‌పల్లి, నడిమి, కొన, గిర్నితండాల్లో సోమవారం ఎమ్మార్ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు వైద్యుడు నాగయ్య తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎమ్మార్ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు రాజీవ్‌గాంధీ జయంతి

బీర్కూర్: మండల కేంద్రంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహిస్తామని యువజన కాంగ్రెస్ బాన్సువాడ సెగ్మెంట్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ అహ్మద్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ, రాజీవ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తామన్నారు. దీనికి కాంగ్రెస్ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

15ఏళ్లలోపు పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్

నిజాంసాగర్: పదిహేనేళ్లలోపు పిల్లల్లో అమ్మతల్లి, తట్టు వంటి వ్యాధుల నివారణకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ దోహదపడుతుందని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని వడ్డేపల్లిలో ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లల్లో వ్యాధుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను వేస్తుందన్నారు. మండలాలు, గ్రామాలవారీగా షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్ వేస్తున్నామన్నారు. వెద్యుడు నాగయ్య, పాఠశాల హెచ్‌ఎం సుమత, ఆరోగ్య సిబ్బంది సవిత, సుజాత, శాంతశ్రీ ఉన్నారు.





నిజాంసాగర్: పరిశీలిస్తున్న ఇమ్యూనైజేషన్ అధికారి చంద్రశేఖర్, మద్నూర్: మొగాలో..

వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నారులతోపాటు విద్యార్థుల్లో వ్యాధుల నివారణకు ఇస్తున్న ఎమ్మార్ వ్యాక్సిన్ తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని హసన్‌పల్లి గ్రామ సర్పంచ్ మోత్కుల రమా అన్నారు. శనివారం మండలంలోని వడేపల్లి, నర్వ, హసన్‌పల్లి, మహమ్మద్‌నగర్, బూర్గుల్, కొమలంచల్లో విద్యార్థులకు టీకాలు ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో అమ్మతల్లి, తట్టు వంటి వ్యాధుల నివారణకు వేయించాలన్నారు. సర్పంచులు గోడాల రేఖ, గొట్టం అనసూజ, దఫేదార్ బాలమణి, దుడ్డె అనిత, సాదుల సత్యనారాయణ, వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు ఉన్నారు.

విద్యార్థులకు టీకాలు

పిట్లం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీకాలను శనివారం పిట్లం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సూపర్‌వైజర్‌లు, ఎన్‌ఎంలు, ఆశవర్కర్లు బృందాలుగా ఏర్పడి మండలంలోని తీమ్మానగర్, హస్నపూర్, హస్నపూర్‌తండా, మార్ధండ, అన్నారాం, కిష్టాపూర్, తండా, పిట్లంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని 1134 మంది విద్యార్థులకు టీకాలు వేసినట్లు పిట్లం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు నరేందర్ తెలిపారు. లయన్స్‌క్లబ్ సౌజన్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వైద్యులు నాగయ్య, శివకుమార్, సిస్మితరాయ్, సిబ్బంది, ఉపాధ్యాయులు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సంతోష్, సభ్యులు రాజు, లక్ష్మీనారాయణ, విజయ్ కుమార్ ఉన్నారు.

వ్యాక్సిన్‌పై నిర్లక్ష్యం వద్దు..

జుక్కల్: ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని సూపర్‌వైజర్ దుర్గేశ్వరి అన్నారు. శనివారం మండలంలోని బస్వాపూర్‌లో తనిఖీ చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు టీకాలు వేయిస్తున్నామన్నారు. పాఠశాలల అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలు, సబ్‌సెంటర్‌లలో టీకా వేస్తామన్నారు. హెచ్‌ఎం లాలయ్య, ఏఎన్‌ఎం సంగీత ఉన్నారు.

మీజిల్స్, రూబెల్లాను తరిమికొట్టాలి..

మద్నూర్: మీజిల్స్, రూబెల్లాను తరిమికొట్టి ఆరోగ్యవంతమైన భారతావనిలో భాగస్వాములు కావాలని హెచ్‌ఎం శివప్రభ అన్నారు. మండలంలోని మొఘ, మేనూర్, అంతాపూర్ పాఠశాలల్లో శనివారం టీకా వేశారు. తట్టు నుంచి చిన్నారులను కాపాడుకునేందుకు ప్రభుత్వం టీకాలను వేస్తుందన్నారు.



పిట్లం: విద్యార్థులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి

మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో చివరి శ్రావణ శనివారం భక్తులతో సందడిగా మారింది. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయంలో సందడిగా మారింది. ఆలయ అర్చకులు శరద్, అరవింద్ మహరాజ్ ఆలయంలో పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకి ఊరేగింపు సేవా నిర్వహించారు. భక్తులు, వార్కారులు ఆలయంలో భజనలు, కీర్తనలు నిర్వహించారు.



విద్యార్థులకు యూనిఫామ్‌లు

మద్నూర్: మండలంలోని మేనూర్‌లో గల మోడల్ స్కూల్‌లో గల విద్యార్థులకు శనివారం యూనిఫాంలను అందించారు. ఎస్‌ఎంసీ సభ్యుల చేతుల మీదుగా పాఠశాలలోని 250 మంది విద్యార్థులకు దుస్తులను అందించినట్లు ప్రిన్సిపాల్ సతీష్ తెలిపారు. విద్యార్థులకు అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వలమైన భవిషత్తు ఉంటుందని ఆయన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

జుక్కల్: ఉపాధ్యాయులకు సీపీఎస్‌ను రద్దు చేయాలని టీటీయూ జిల్లా అధ్యక్షుడు బీఎస్‌ఎం రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. 2004లో నియమించినవారికి సీపీఎస్‌ను అమలు చేస్తున్నారని దాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ప్రధాన కార్యదర్శి ముజిబోద్దిన్, మండల టీటీయూ అధ్యక్షుడు గోపాల్, గంగోని శ్రీనివాస్ ఉన్నారు.

నేడు రెడ్డి మహాజన సభ

లింగంపేట: మండల కేంద్రంలోని జీఎన్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం మండల రెడ్డి సంక్షేమ సంఘ మహాజన సభ నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు సంజీవరెడ్డి తెలి పారు. దీనికి ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి, సుభాస్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి వస్తున్నారన్నా రు. సభకు జిల్లాలోని 22 మండలాల అధ్యక్ష కార్యదర్శులు వస్తారన్నారు. రెడ్డిలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఇంటర్వ్యూ

శ్రీనివాస్‌ప్రసాద్
వైద్యుడు, ఏరియా ఆస్పత్రి
అంశం : వ్యాక్సినేషన్



తట్టు, పొంగు నుంచి రక్షణ కోసమే వ్యాక్సినేషన్ అని డాక్టర్ శ్రీనివాస్‌ప్రసాద్ అన్నారు.

బాన్సువాడ:

- వ్యాక్సినేషన్ ద్వారా లాభాలేంటి?
- ప్రపంచ ఆరోగ్య సంస్థ యూనిసెఫ్, లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రూబెల్లా, మీజిల్స్(తట్టు, పొంగు) వ్యాధుల నుంచి భవిష్యత్తు తరాలను రక్షించేందుకు ఈనెల 17 నుంచి వచ్చే నెల 25 వరకు వ్యాక్సినేషన్ చేపట్టింది. దీని విలువ రూ.2వేలు. ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయి.
- వ్యాక్సినేషన్‌పై అపోహలు ఉన్నాయి కదా?
- తల్లిదండ్రులకు వ్యాక్సినేషన్‌పై ఎలాంటి అపోహలు వద్దు. ఇది మంచిది. అందరూ స్వచ్ఛందంగా వేసుకోవాలి. సోషల్ మీడియాలో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది సరికాదు. తల్లిదండ్రులు ధైర్యంగా పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలి.
- ఏర్పాట్లు ఎలా చేశారు?
- వైద్య ఆరోగ్యశాఖ వారు దీని ఏర్పాట్లు చేశారు. మాకు సంబంధం లేదు. అయితే జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య ఉప కేంద్రాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అనంతరం ఇంటింటికీ తిరిగి ఆరోగ్య కార్యకర్తలు వ్యాక్సిన్ వేస్తున్నారు. రూబెల్లా టీకా వేయించుకున్న పిల్లలకు సర్టిఫికెట్ ఇస్తారు. భవిష్యత్తులో ఈ వైరస్‌ను అంతం చేసేందుకు టీకాలు మేలు చేస్తాయి. పూర్తి ఆరోగ్యవంతమైన టీకా ఇది. తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు.

పుస్తకాల నిర్వహణపై దృష్టి సారించాలి

నిజాంసాగర్: గ్రామ సంఘాల బలోపేతంతో పాటు పుస్తకాల నిర్వహణపై దృష్టి సారించాలని ఐకేపీ ఏపీఎం రాంనారాయణగౌడ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో వీవోఏలతో సమీక్షలో ఆయన మాట్లాడారు. గ్రామ సంఘాల సభ్యుల పూర్తి సమాచారాన్ని సేకరించాలన్నారు. సంఘాల్లో ఉన్న మహిళా సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలతో పాటు స్త్రీనిధి రుణాలను సకాలంలో అందేలా చూడాలన్నారు. సంఘాల్లో ఉన్న మహిళా సభ్యుల బ్యాంకు ఖాతాలు, వారి ఫోన్ నంబర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలన్నారు. సమావేశంలో ఐకేపీ సీసీలు సిద్దు, శ్రీకాంత్, సాయిలు, విఘ్నేష్‌గౌడ్, శ్రీనివాస్, వీవోఏలు ఉన్నారు.



వీవోఏలతో మాట్లాడుతున్న రాంనారాయణగౌడ్





ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని పెద్ద చెరువు నీటిలో గేదెలను కడగడంతో తాగునీరు కలుషితమవుతోంది. దీంతో రోగాలు వ్యాపించే అవకాశాలు ఎక్కువ. గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి నీరు కలుషితం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

కొనసాగుతున్న వ్యాక్సినేషన్

సదాశివనగర్: మండలంలోని భూంపల్లి, లింగంపల్లి, జనగాం, మోడెగాం, కల్వరాల్, తిమ్మోజీవాడీ, తుక్కోజీవాడీల్లో శనివారం రూబెల్లా వ్యాక్సిన్ పంపిణీ చేశారు. వైద్యాధికారి చంద్రశేఖర్, సూపర్‌వైజర్‌లు శ్రీనివాస్ రెడ్డి, రాజశ్రీ,, ఏఎన్‌ఎంలు భువనేశ్వరీ, జ్యోతి, సర్పంచ్‌లు సునంద నవీన్‌కుమార్, చందర్‌రావ్, మోహన్‌రావ్, జనార్దన్ రెడ్డి, బాలకృష్ణ, సరోజన పాల్గొన్నారు.

పోసానిపేటలో టీకా పంపిణీ..

రామారెడ్డి: మండలంలోని పోసానిపేట ప్రాథమిక పాఠశాల, హైస్కూల్‌ల్లో 77 మంది విద్యార్థులకు టీకాను వేసినట్లు ఆర్‌బీకే ప్రాజెక్టు వైద్యుడు మారుతిబాబు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వైద్య సిబ్బంది గంగామణి, హెచ్‌ఎంలు బ్రహ్మం,రాధాకృష్ణ ఉన్నారు.

వ్యాక్సిన్‌తో తట్టు దూరం..

తాడ్వాయి: రూబెల్లా వ్యాక్సిన్ పిల్లలకు వేయడం ద్వారా తుట్టు దూరమవుతుందని మండల వైద్యాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. రాజంపేట మండలంలోని ఆర్గొండ, కొండాపూర్, భస్వన్నపల్లి, ఎల్లారెడ్డి, గుండారం, సిద్దాపూర్, శేర్ శంకర్‌తండాల్లో టీకాలను వేశామన్నారు. మూడు రోజులపాటు తాడ్వాయి, రాజంపేట్ మండలాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 95శాతం విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్‌ను ఇచ్చారు. మిగత వారికి ఇంటింటికీ తిరుగుతూ వేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి: విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం, రామారెడ్డి: బహుమతులు, తాడ్వాయి: వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

కొనసాగుతున్న వ్యాక్సినేషన్..

గాంధారి: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్ వ్యాక్సినేషన్ చేసినట్లు మండల వైద్యాధికారి వీరేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలతో పాటు గుర్జాల్, గుర్జాల్‌తండా, వంద్రికల్ తండా, తిప్పారం, తిప్పారం తండా చిన్న పోతంగల్ ప్రాథమిక పాఠశాలల్లో పెద్ద పోతంగల్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సినేషన్ చేసినట్లు తెలిపారు. 1,690 మంది విద్యార్థులకు పూర్తయిందన్నారు.

పలు గ్రామాల్లో చిన్నారులకు..

ఎల్లారెడ్డి: మండలంలోని పలు గ్రామాల్లో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేసినట్లు మత్తమాల పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ దివ్య శనివారం తెలిపారు. మండలంలోని శివాపూర్, సోమర్యాగడితండా, మీసాన్‌పల్లి, తిమ్మాపూర్, కొత్తపల్లి, లక్ష్మాపూర్, హాజీపూర్‌తండా, కట్టకిందితండా, అడ్విలింగాల, కొక్కొండల్లోని 1026 మందికి వ్యాక్సిన్లను వేసినట్లు ఆమె తెలిపారు. సర్పంచులు ఏగుల పార్వతి, అరవింద్ కుమార్,బాలరాజు సిబ్బంది ఉన్నారు.

పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

నాగిరెడ్డిపేట: మండలంలోని తాండూర్‌లో పీహెచ్‌సీ వైద్యసిబ్బంది చేపట్టిన వ్యాక్సినేషన్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్ పరిశీలించారు. చిన్నారులకు వ్యాక్సిన్‌ను వేయాలన్నారు. ఇప్పటి వరకు మండలంలో ఎంతశాతం వ్యాక్సినేషన్ పూర్తి చేశారని వైద్యుడు తిరుమలేష్‌ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సూపర్‌వైజర్ వెంకట నారాయణతోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

న్యూస్ బాక్స్

గణేశ్ మండళ్ల వివరాలు నమోదు చేయాలి

సదాశివనగర్: మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్ మండపాల వివరాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని ఎస్‌ఐ నాగరాజు సూచించారు. శనివారం ఆయన పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మైక్ పర్మిషన్, ఎలక్ట్రిసిటి వారి పర్మిషన్‌లను గణేశ్ విగ్రహాల ప్రతిష్టాపనకు ముందే పొందాలన్నారు. గణేశ్ ప్రతిష్టాపన చేసే స్థలం, యజమాని అనుమతి కూడా తప్పని సరిగా పొందాలన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



ఆలయం వద్ద భజన చేస్తున్న భక్తులు

సదాశివనగర్: మండల కేంద్రంతోపాటు పద్మాజీవాడీ, తిర్మన్‌పల్లి, కలవ్రాల్, కుప్రియాల్, భూంపల్లి, లింగంపల్లిల్లో శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక భజనలు చేశారు. సదాశివనగర్‌లో శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో నిత్యభజన చేశారు. తిర్మన్‌పల్లిలో శ్రీతిరుమల్లేశ్వర స్వామి ఆలయం వద్ద వీడీసీ ఆధ్వర్యంలో భజనలు చేశారు. పద్మాజివాడీలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎనిమిది గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఒక్కోగ్రూపు మూడు గంటల చొప్పున 24 గంటలపాటు భజనలు చేశారు. భజన మండళ్ల సభ్యులు, గ్రామస్తులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

తాడ్వాయి: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ విగ్రహాన్ని జిల్లెడ ఆకులు, పువ్వులు, చంద్రంతో అందంగా అలంకరించారు. ఆలయం పక్కన కొత్తగా నిర్మించిన అతి పెద్ద విగ్రహం వద్ద కూడా ఘనంగా పూజలు చేశారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి పూజల్లో పాల్గొన్నారు. పూజారి పండరీనాథ్, ప్రతాపరెడ్డి, రాజిరెడ్డి, రాంరెడ్డి, నారాయణరెడ్డి, శంకర్, శ్రీనివాస్, భక్తులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

గీత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నాం

ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ ఏఎల్ఎన్ స్వామి

నాగిరెడ్డిపేట: గ్రామాల్లో గీత కార్మికులకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే ప్రభుత్వం గౌడ సంఘం సభ్యులకు 'గిరక తాళ్ల' మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ ఏఎల్ఎన్ స్వామి అన్నారు. మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద శనివారం గౌడ సంఘం సభ్యులకు గిరకతాళ్ల మొక్కలను ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఒక్కో చెట్టు నుంచి 30–40 లీటర్ల కల్లు వస్తుందన్నారు. గ్రామాల్లోని కల్లు దుకాణాలకు ఒక్కో లైసెన్స్‌కు నాలుగు మొక్కల చొప్పున పంపిణీ చేస్తున్నామన్నారు. తమ పరిధిలో గల నాగిరెడ్డిపేట మండలంలోని 42 లైసెన్స్‌లకు 168 మొక్కలను, ఎల్లారెడ్డి మండలంలోని 66 లైసెన్స్‌లకు 264 మొక్కలను, లింగంపేట మండలంలోని 69 లైసెన్స్‌లకు 276 మొక్కలను, గాంధారి మండలంలోని 28 లైసెన్స్‌లకు 112 మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు.



గిరకతాళ్ల మొక్కలను అందిస్తున్న స్వామి

గిరక తాళ్ల చెట్ల పెంపకంపై గీత కార్మికులకు ఆదివారం కామారెడ్డిలో అవగాహన సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎక్సైజ్ ఎస్‌ఐ సృజన, గౌడసంఘం మండలాధ్యక్షుడు మురళీగౌడ్, నాయకులు విఠల్‌గౌడ్, నారాగౌడ్, లచ్చాగౌడ్, బాలచందర్‌గౌడ్, సంతోష్‌గౌడ్, కిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ

సదాశివనగర్: మండలంలోని తుక్కోజీవాడీ, కల్వరాల్ గ్రామాల్లో శ్రావణమాసం చివరి శనివారం కావడంతో హన్మాన్ మందిరాల వద్ద జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. తుక్కోజీవాడీ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. యువకులు జెండాను ఎక్కడానికి పోటీ పడ్డారు. సర్పంచ్‌లు సునంద నవీన్‌కుమార్, సరోజన, ఉప సర్పంచ్‌లు సంతోష్, సాయిలు, గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

తాడ్వాయి: మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శబరిమాత ప్రతిమ, దివ్యసమాధిలను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్త బృందం భజనలు చేశారు. మండలం నుంచే కాకుండా చుట్టు పక్కల మండలాలకు చెందిన భక్తులు తరలివచ్చి ఈ పూజల్లో పాల్గొన్నారు. వర్షాలు సంవృద్ధిగా కురువాలని శబరిమాతను వేడుకున్నారు. హాజరైన భరక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పూజారీ శంకరప్ప, భక్తులు పాల్గొన్నారు.



మాత దివ్యసమాధి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

లోకల్ వాయిస్

గదులకు మరమ్మతులు చేయాలి



పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల తరగతి గదులు శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షం కురిసినప్పుడు తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయి. పెచ్చులు ఊడి పడడంతో భయం భయంగా తరగతి గదులలో గడుపుతున్నాం. అధికారులు స్పందించి తరగతి గదులకు మరమ్మతులు చేపట్టాలి.

– సాయిలు, హైస్కూల్, ఎల్లారెడ్డి





ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్: లై
11.00, 2.00, 6.00, 9.00

పత్తి పంట సంరక్షణకు సస్యరక్షణ చర్యలు

డీఏవో నాగేంద్రయ్య



సదాశివనగర్: పత్తి పంటను పరిశీలిస్తున్న డీఏవో నాగేంద్రయ్య

సదాశివనగర్: సాగు చేసిన పత్తి పంటను సంరక్షించుకోవాలంటే రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని జిల్లా వ్యవసాయ ధికారి నాగేంద్రయ్య సూచించారు. శనివారం మండలంలోని మర్కల్, తిర్మన్‌పల్లి గ్రామాల శివారుల్లో సాగు చేసిన పత్తి పంటలను ఆయన పరిశీలించారు. ఇటీవల గులాబీ రంగు కాయ తొలుచు పురుగు ఆశిస్తుందన్నారు. దీని నివారణ కోసం మోనో్క్రోటోఫాస్‌ను నీటిలో 1:4 నిష్పత్తిలో కలిపి పత్తి కాండం వద్ద బ్రెష్‌తో పూయాలన్నారు. 60 రోజుల వరకు ఈ విధానాన్ని పాటించినట్లయితే పంటకు ఎలాంటి పురుగులు ఆశించవన్నారు. గ్రామ విత్తనోత్పత్తి పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ఏవో అదీమ్ ఉద్దీన్, ఏఈవోలు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, సర్పంచ్‌లు డోకూరి ఉదయ నర్సింహారెడ్డి, సురేశ్, ఉప సర్పంచ్‌లు డోకూరి రాంరెడ్డి, వెంకయ్య, ఎంపీటీసీ సాయవ్వ, రైతులు బత్తుల రాములు, జూకంటి రాజులు, అశోక్ రెడ్డి, బాల్‌రెడ్డి, ప్రకాశ్, నర్సారెడ్డి, అశోక్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

పత్తిపంటలో మెలకువలు పాటించాలి

తాడ్వాయి: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న పత్తి పంటలో రైతులు మెలకువలు పాటించాలని మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని చిట్యాల శివారులో పత్తి పంటను శనివారం పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పత్తి పంటలో గులాబీ రంగు పురుగు వచ్చి చేరిందన్నారు. గాలిలో తేమ శాతం అధికంగా ఉన్నప్పుడు పత్తి గూడ, పువ్వు దశలో పురుగులు, పేను బంక, తమ పురుగులు ఆశిస్తాయన్నారు. దీంతో దిగుబడి గణనీయంగా తగ్గుతుందన్నారు. ఎకరానికి వేపనూనె 1500 పీపీఎం 500 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారి చేయాలన్నారు. మరిన్ని వివరాలకు మండల వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు. ఆయన వెంట రైతులు రాజిరెడ్డి, కిషన్ రావు, రాజేశ్వర్, మోహన్‌రెడ్డి, క్రిష్ణమూర్తి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

నాగిరెడ్డిపేట: మండలంలోని తాండూర్‌లో ఆదివారం జరుగనున్న దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో శనివారం జెడ్పీటీసీ నారాయణతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మంత్రి ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డితో కలిసి శ్రీ త్రిలింగేశ్వరాలయాన్ని సందర్శించనున్నట్లు వారు చెప్పారు. మండలంలోని టీఆర్‌ఎస్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో మాల్తుమ్మెద సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డి, ఎల్లారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ వసంత్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు భాస్కర్ రెడ్డి, సుభాష్‌రెడ్డి, పీర్‌రెడ్డి, లింగం ఉన్నారు.

Zone Guide

రేపు రెండు గ్రామాల్లో ఎంఆర్ టీకాలు

సదాశివనగర్: మండల కేంద్రంతోపాటు పద్మాజీవాడీలో సోమవారం ఎంఆర్ టీకాలు వేయనున్నట్లు వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు. సదాశివనగర్‌లో ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాల, గాంధీచౌక్ వద్ద గల అంగన్‌వాడీ కేంద్రంలో టీకాలు వేస్తారన్నారు. పద్మాజీవాడీ గ్రామ శివారులో గల స్ప్రింగ్‌ఫీల్డ్స్ పాఠశాలలో, బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో, ఉన్నత పాఠశాలలో టీకాలు వేయనున్నట్లు చెప్పారు.

రేపు వ్యాక్సినేషన్ చేసే గ్రామాలు..

గాంధారి: ప్రతి ఆది, బుధవారాల్లో ఎమ్మార్ వ్యాక్సినేషన్‌కు సెలవు ఉంటుందని మండల వైద్యాధికారి వీరేందర్ తెలిపారు. సోమవారం పోతంగల్ జీపీ పరిధిలోని రాంపూర్ గడ్డ తండా, కర్ణంగడ్డ తండా, జువ్వాడి, గండివేట్, సీతాయిపల్లి, మేడిపల్లి, చెన్నాపూర్, చందానాయక్ తండా, గౌరారం పాఠశాలల విద్యార్థులకు వ్యాక్సినేషన్ ఉంటుందన్నారు.

మండలంలో ఆరు గ్రామాల్లో..

లింగంపేట: మండలంలోని 6 గ్రామాల్లో ఆదివారం ఎంఆర్ వ్యాక్సినేషన్ వేయనున్నట్లు పీహెచ్‌సీ వైద్యుడు సాయికుమార్ తెలిపారు. ఒంటర్‌పల్లి, సురాయిపల్లి, పొల్కంపేట, పోతాయిపల్లి, కన్నాపూర్, కోమట్‌పల్లిల్లో 9 నుంచి 15 ఏళ్ల నిండినవారికి వ్యాక్సిన్ వేస్తామన్నారు.

నేడు సాక్షర భారత్ వయోజనులకు పరీక్ష

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో గల పలు గ్రామాల్లో సాక్షర భారత్ వయోజనులకు ఆదివారం పరీక్షలు నిర్వహించనున్నట్లు మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కోఆర్డినేటర్లకు పరీక్ష సామగ్రిని అందజేశారు. మండలంలోని 7 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గల రేపల్లెవాడ, మత్తమాల, మీసాన్‌పల్లి, గండిమాసానిపేట్, లక్ష్మాపూర్, సోమార్‌పేట్, తిమ్మారెడ్డిలలో పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు.

భారీ సంఖ్యలో తరలి రావాలి

తాడ్వాయి: మండలంలోని సంతాయిపేట్‌లో ఆదివారం జరిగే మంత్రి సమావేశానికి భారీ సంఖ్యలో తరలిరావాలని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పులుగం సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడు పులికిష్టాగౌడ్, నాయకులు రాజేశ్వర్‌రావు తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాటు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి విచ్చేయనున్నట్లు తెలిపారు. గ్రామ శివారులో ఉన్న భీమేశ్వరాలయం సందర్శించి ఆలయ అభివృద్ధి చేయడం కోసం ఆలయ ఆవరణలో పరిస్థితిని పరిశీలిస్తారన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గిద్దవాసులు



రామారెడ్డి: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం గిద్ద గ్రామస్తులు కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్‌గౌడ్ మాట్లాడారు. గ్రామంలోని సమస్యలు, కాల్వకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ వనీతహన్మంత్‌గౌడ్ పాల్గొన్నారు. మండల కేంద్రంలో అదివారం ఎమ్మెల్యే పర్యటించనున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నారెడ్డి రాజిరెడ్డి తెలిపారు. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, టీఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు ఉంటాయని తెలిపారు.

బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా విజయ్‌కుమార్

సదాశివనగర్: మండల కేంద్రానికి చెందిన మఠం విజయ్‌కుమార్ బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లో రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నుంచి శనివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడారు. జిల్లాలోని బీసీ కులాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అన్ని బీసీ కులాలకు చెందిన వారు సహకరించాలని కోరారు.

నేడు రెడ్డి మహాజన సభ

లింగంపేట: మండల కేంద్రంలోని జీఎన్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం మండల రెడ్డి సంక్షేమ సంఘ మహాజన సభ నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు సంజీవరెడ్డి తెలిపారు. దీనికి ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి వస్తున్నారన్నారు. సభకు జిల్లాలోని 22 మండలాల అధ్యక్ష కార్యదర్శులు వస్తారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రెడ్డిలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యం



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ శైలజ

రామారెడ్డి: మండల కేంద్రం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని రామారెడ్డి సర్పంచ్ శైలజ అన్నారు. మండల కేంద్రంలోని మొదటి వార్డులో రూ.రెండు లక్షల జీపీ నిధులతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె శనివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామంలోని పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. గ్రామంలో రూ.లక్షలాది నిధులతో డ్రైనేజీలను, సీసీ రోడ్లను, మినీ వాటర్ ట్యాంకులను నిర్మించామన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధే లక్ష్యంగా పని చేశామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు పడిగెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రంగు రవీందర్‌గౌడ్, వార్డు మెంబర్లు నామాల గంగాధర్, అంజు, తుపాకుల స్వామిగౌడ్, పోగుల రాజయ్య పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గాంధారి: మండల కేంద్రంలో బస్టాండ్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తామని సర్పంచ్ సత్యం అన్నారు. శనివారం భోగేశ్వరాలయం నుంచి సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులతో పాటు జనరల్ ఫండ్ నుంచి రూ. 4 లక్షలు మంజూరైనట్లు తెలిపారు, కార్యక్రమంలో పీఆర్ డీఈ వీరానంద్, ఏఈ గౌసిద్దిన్, అహ్మద్, టీఆర్‌ఎస్ నాయకులు బెజుగం సంతోష్ పాల్గొన్నారు.

సీనియర్ ఫొటోగ్రాఫర్లకు సన్మానం

ఎల్లారెడ్డి: పట్టణంలోని సీనియర్ ఫొటోగ్రాఫర్లను వారి సంఘ సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రామాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్‌లైన మూర్తి, నాగభూషణంను మండల ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు శాలువా, మెమెంటోలతో సన్మానించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. మండల సంఘం నాయకులు ప్రసాద్, భీంరావు, కార్తిక్, అశోక్, చంద్రశేఖర్, రామకృష్ణ ఉన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..



కళాశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

సదాశివనగర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. నిర్వహించారు. ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఫస్టియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులు నృత్యాలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ అబ్జుల్‌ఖాన్, అధ్యాపకులు రామరాజు, ప్రవీణ్‌రాజ్, మల్లయ్య ఉన్నారు.

ఇంటర్వ్యూ

డాక్టర్ దివ్య
పీహెచ్‌సీ వైద్యురాలు, మత్తమాల
అంశం : వ్యాక్సినేషన్



ఎల్లారెడ్డిరూరల్:

- మండలంలో ఎంత మందికి వ్యాక్సిన్లను వేయనున్నారు?
- మండలంలో 8860 మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లను వేయనున్నాం.
- ఏ వయసులవారికి ఎంఆర్ వ్యాక్సిన్లను వేస్తారు?
- 9 నెలల నుంచి 15 ఏళ్లలోపువారికి ఈ వ్యాక్సిన్లను వేస్తాం.
- వ్యాక్సిన్లతో ఎలాంటి రోగాలను నిరోధించవచ్చు?
- వ్యాక్సిన్లతో మీజిల్స్, రూబెల్ల రోగాలను నిరోధించవచ్చు.
- ఎప్పటిలోగా టీకాలను వేస్తారు?
- ఈనెలాఖరులోగా మండలంలోని చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్లను వేస్తాం.
- ప్రతి రోజు ఎంతమందికి టీకాలను వేస్తున్నారు?
- రోజు వెయ్యి మందికి టీకాలను 11 మందితో వేస్తున్నాం.


8 | 9 సాక్షి Weekend
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

మలిసంధ్యలో కాంతిరేఖలు



మలిసంధ్యలో పండుటాకులకు కొత్త వెలుగులు పంచుతున్నాయి.. అయిన వాళ్లే కాదు పొమ్మంటే అక్కున చేర్చుకొని ఆశ్రయం కల్పిస్తున్నాయి.. అవసాన దశలో ఆసరాగా నేనున్నాంటూ భరోసానిస్తున్నాయి.. జీవిత చరమాంకంలో సరికొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నాయి లాలన వృద్ధాశ్రమం, చింతకుంట స్వచ్ఛంద సేవా సమితి. వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయా సంస్థలు అందిస్తోన్న సేవలపై ప్రత్యేక కథనం..

- నిరాదరణకు గురైన పండుటాకులను అక్కున చేర్చుకుంటున్న వృద్ధాశ్రమాలు
- వృద్ధుల సేవలో తరిస్తున్న స్వచ్ఛంద సంస్థలు
- సామాజిక సేవా కార్యక్రమాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు



బోధన్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనం

బాన్సువాడలో స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం సేవలందిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

కామారెడ్డిలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనం

మంచిపనికి రిటైర్మెంట్ ఉండదు

ఆరు పదుల వయస్సులో.. సుమారు 40 ఏళ్ల విధి నిర్వహణ నుంచి పదవీ విరమణ పొందాక ఏం చేయాలో తోచదు. పని లేకపోవడం, తోటి మిత్రులు, సహచరులకు దూరం కావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతుంటారు. ఈ తరుణంలో ఏదో ఒక సేవ చేయాలని, మళ్లీ తమ మిత్రులు, సహచరులతో కలిసి ఏదైనా చేయాలని భావిస్తుంటారు. ఇలాంటి వారి కోసమే ఆవిర్భవించింది తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం. ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాల్లో విశ్రాంత ఉద్యోగ సంఘాలున్నాయి. రెండు జిల్లాల్లో కలిపి ఈ సంఘాల్లో సుమారు 12 వేల వరకు సభ్యులు ఉన్నారు. వీరు సమాజ సేవ కోసం పరితపిస్తున్నారు. నిరంతరం ప్రజా సేవలో తరిస్తున్నారు.

– బోధన్/బాన్సువాడ /కామారెడ్డి అర్బన్

సేవా కార్యక్రమాలే ముఖ్యం



మా సంఘం ప్రధాన లక్ష్యం సేవా కార్యక్రమాలే. ఇది విశ్రాంత ఉద్యోగులందరికీ ఉపయోగపడుతుంది. మా సంఘంలో 770 మంది సభ్యులు ఉన్నారు. విశ్రాంత ఉద్యోగుల్లో ఐక్యత కోసం జిల్లా వ్యాప్తంగా మా సంఘం కృషి చేస్తోంది.

– లోహిత్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, బాన్సువాడ

ఐకమత్యంతో..



విశ్రాంత ఉద్యోగులందరం కలిసి ఐకమత్యంతో సంఘాన్ని బలోపేతం చేసుకున్నాం. సమష్టిగా సమాలోచనలతో ముందుకెళ్తున్నాం. సంఘ సభ్యులు, దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం.

– విఠల్‌రావు, సంఘం అధ్యక్షుడు, బోధన్

రిటైర్డ్ ఉద్యోగులకు అండగా..



రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల సహాయం చేస్తున్నాం. జాతీయ పెన్షన్ దినోత్సవం సందర్భంగా 75 ఏళ్ళు దాటిన సభ్యుడిని గుర్తించి సన్మానిస్తాం. వారి సలహాలు సేకరిస్తాం.

– కె.నర్సింహులు, రిటైర్డ్ ఎంపీడీవో, సంఘం ఉపాధ్యక్షుడు, బాన్సువాడ

ఎంతో ఆనందం..



రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండడం, ఫ్యామిలీ కౌన్సెలింగ్ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉంటుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘ అభివృద్ధికి అందిస్తున్న సహకారం మరవలేనిది.

– భద్రయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు, కామారెడ్డి

పండుటాకులకు చేయూత

వర్ని (బాన్సువాడ): మానవత్వం అంతరించి పోతున్న వేళలో.. అమ్మానాన్నలను నిర్లక్ష్యం చేస్తూ తమ సంతోషమే ప్రధానంగా భావిస్తున్న నేటి రోజుల్లో.. అనాథ వృద్ధులను చేరదీసి కంటికి రెప్పలా కాపాడుతోంది చింతకుంట స్వచ్ఛంద సేవా సమితి. ఓ కానిస్టేబుల్ మదిలో మెరిసిన ఆలోచనకు ప్రతిరూపమే ఈ సంస్థ. వర్ని మండలం చింతకుంట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ మోహన్‌కు బాన్సువాడలో ఒక వృద్ధురాలు రోడ్డు పక్కన చలికి వణుకుతూ దీనావస్థలో కనిపించింది. ఆమె దగ్గరకు వెళ్లి ఆరా తీయగా, ఎవరు లేరని తెలిసింది. చలించి పోయిన మోహన్.. ఇలాంటి వృద్ధులకు అండగా ఉండాలని అనుకున్నాడు. అలా మొదలైందే చింతకుంట స్వచ్ఛంద సేవా సంస్థ. చిన్ననాటి స్నేహితులు, ప్రభుత్వ ఉద్యోగుల సహకారం, గ్రామ పంచాయతీ ప్రోత్సాహంతో శాంతినగర్ కాలనీలో 2012లో నలుగురు అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించారు. వృద్ధాశ్రమ నిర్వహణలో చేయూతనిచ్చేందుకు మరో 21 మంది ముందుకొచ్చారు. ప్రస్తుతం 15 మంది వృద్ధులు తమ శేష జీవితాన్ని ఇక్కడ ఆనందంగా గడుపుతున్నారు.

వృద్ధులకు ‘లాలన’

పెర్కిట్(ఆర్మూర్): ఇంటి నుంచి గెంటి వేయబడిన వృద్ధులు కొందరైతే, ఊరు వదిలెళ్లిన పిల్లలతో వెళ్లలేని వృద్ధులు మరికొందరు.. ఇలాంటి వారందరికీ అండగా నిలుస్తోంది లాలన వృద్ధాశ్రమం. చిన్నతనంలో తల్లిదండ్రులను దూరం చేసుకున్న జక్రాన్‌పల్లి వ్యాపారవేత్త గడ్డం రాజారెడ్డి వారి స్మృత్యార్థం దీన్ని స్థాపించాడు. దివంగతురాలైన తన భార్య సుశీల పేరిట ఉన్న స్థిరాస్తుల్ని విక్రయించి, 2008లో అంకాపూర్ శివారులో రూ.2 కోట్ల వ్యయంతో ఈ ఆశ్రమాన్ని స్థాపించాడు. ఆశ్రమంలో 70 దేశీ ఆవులతో గోశాలను ఏర్పాటు చేశాడు. గోశాల నుంచి వచ్చే పాలతోనే వృద్ధులకు పాలు, పెరుగు అందజేస్తారు. ఇక్కడే సేంద్రియ విధానంలో సాగు చేసిన కూరగాయలతో ఆహారాన్ని వడ్డిస్తారు. రాజారెడ్డి సోదరి, విజయ్ విద్యాసంస్థల అధినేత అమృతలతారెడ్డి, మరో సోదరి విజయ ఆశ్రమం పక్కనే సాయి ఆలయాన్ని నిర్మించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం ఆశ్రమంలో కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్, హైదరాబాద్‌కు చెందిన 60 మంది వృద్ధులు ఉంటున్నారు.

కళ్లు తెరిపిస్తున్న వృద్ధుల సంఘం

మోర్తాడ్(బాల్కొండ): మలి దశ జీవితంలోనూ తమ హక్కుల కోసం వారంతా ఏకమయ్యారు. తమకు ఏదైనా అన్యాయం జరిగితే గొంతెత్తి వినిపించడానికి సంఘంగా ఏర్పడి పోరాడుతున్నారు. బిడ్డలకు తల్లిదండ్రుల విలువను గుర్తు చేస్తున్నారు.. మండలంలోని సుంకెట్‌లో 1998లో పురుడు పోసుకున్న వృద్ధుల సంఘం అన్ని గ్రామాలకు విస్తరించేందుకు బాటలు వేసింది. జీవిత చరమాంకంలో పిల్లలు తమను నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదంటూ వృద్ధుల సంఘం బాసటగా నిలుస్తోంది. మొదటగా బద్దం రాజారాం సుంకెట్‌లో వృద్ధుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా వయస్సు మళ్లిన వారంతా ఇందులో సభ్యులే. ఈ సంఘం స్ఫూర్తితో మోర్తాడ్, కమ్మర్‌పల్లి, వేల్పూర్, బాల్కొండ, మెండోరా, ఏర్గట్ల, ముప్కాల్, జక్రాన్‌పల్లి, భీమ్‌గల్, ఆర్మూర్ తదితర మండలాల్లో వృద్ధుల సంఘాలు ఏర్పడ్డాయి. ప్రతి నెలా ఒక నిర్ణీత తేదీన సమావేశమై సంఘం కోసం కొంత నిధిని జమ చేస్తున్నారు. సంఘంలో ఎవరికైనా అన్యాయం జరిగితే సంఘం సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తారు. మహిళలకు సభ్యత్వం లేకపోయినా వారి తరపున పోరాటం చేస్తారు.



వృద్ధాశ్రమాలు ఫోన్‌నంబర్లు

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్) : కన్నవారి నిదారణకు గురైన వృద్ధుల సంరక్షణ కోసం జిల్లావ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయి. ఏటా వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా వృద్ధుల కోసం వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తున్నారు. అవసరమైన వారికి ఆపరేషన్‌లు కూడా ఉచితంగా చేయిస్తున్నారు. జిల్లాకేంద్రంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో గల స్నేహ సొసైటీ, శాస్త్రీనగర్‌లోని ఎస్‌ఎఫ్‌ఎస్ సంస్థ, లయన్స్ క్లబ్, మరో రెండు స్వచ్ఛంద సంస్థలు వృద్ధుల కోసం పనిచేస్తున్నాయి. ఈ సంస్థలు వృద్ధులకు ఉచితంగా ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేసి కంటి ఆపరేషన్‌లు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రతి పదిహేను రోజులకొకసారి చేపడుతున్నాయి. హైదరాబాద్ బ్రాంచ్‌గా ఉన్న హెల్పేజీ అనే సంస్థ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వృద్ధులకు ఉచితంగా వైద్య శిబిరాల ద్వారా పరీక్షలు చేయిస్తుంది.

ఉమ్మడి జిల్లాలో ఉన్న వృద్ధాశ్రమాలు.. ఫోన్‌నంబర్లు

లాలన, అంకాపూర్	99085 23112
మాతృశ్రీ, సారంగపూర్	92474 24999
సాయిగంగా, బోర్గాం సమీపంలో	94400 90119
శారద, కామారెడ్డి శివారులో	98491 05489
ఆలంబన, ముబారక్‌నగర్	
ఎస్‌ఎఫ్‌ఎస్ ఓల్డ్ ఏజ్ హోమ్, శాస్త్రీనగర్	

నందిపేటలోని కేదారేశ్వరాలయంలో వృద్ధాశ్రమాలున్నాయి..



కామారెడ్డిలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనం

వృద్ధులకు వరం.. సీనియర్ సిటిజన్స్ ఫోరం

కామారెడ్డి అర్బన్ (కామారెడ్డి) : వృద్ధాప్యాన్ని ఆనందంగా గడిపేందుకు కామారెడ్డి సీనియర్ సిటిజన్స్ ఫోరం కృషి చేస్తోంది. 161 మంది సభ్యులతో 2014లో ఏర్పాటైన ఈ ఫోరం ప్రధానంగా వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోంది. బాన్సువాడ, ఎల్లారెడ్డి, గాంధారిలలో కూడా ఫోరాలు ఏర్పాటయ్యాయి. వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, చేయూతనిస్తూ ఇవి ముందుకు సాగుతున్నాయి. కామారెడ్డి సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రత్యేక భవనాన్ని నిర్మించుకుంది. అలాగే , రాశీ వనం ఏర్పాటు కోసం అటవీ శాఖతో కలిసి పని చేస్తోందని ఫోరం ప్రధాన కార్యదర్శి రాజన్న తెలిపారు. కలెక్టర్, ఎమ్మెల్యే, దాతల ప్రోత్సాహంతో వైద్య శిబిరాల నిర్వహణ, టెన్త్ విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.



అభివృద్ధి చేస్తున్న రాశి వనం



ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి



శారద వృద్ధాశ్రమం

ఆధారం లేని వారికి అమ్మగా..

వృద్ధుల సేవలో శారదాదేవి

కామారెడ్డి రూరల్ (కామారెడ్డి) : బంధాలు, బంధుత్వాలు మరిచిపోతున్న నేటి ఆధునిక సమాజంలో ఇంకా మానవత్వ విలువలు ఉన్నాయని చాటుతోందామె. కన్న తల్లిదండ్రులనే కాదనుకున్న తల్లిదండ్రులకు చేయూతనందిస్తూ అమ్మగా మారి వారి ఆలానా పాలనా చూస్తోంది. వారిని చేరదీసి ఆదరిస్తోంది. ఆమె శారదాదేవి.

కామారెడ్డి మండలం క్యాసంపల్లి శివారులో 2004లో ఎస్సీ ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసి వృద్ధులను చేరదీస్తోంది. తాను చిన్నతనంలో అనుభవించిన కష్టాలు మరెవరికీ రాకూడదనే గత 13 సంవత్సరాలుగా కామారెడ్డిలో వృద్ధులకు సేవలందిస్తున్నారు. వయసు మీరిన వారు ఆదరణ కరువైన వారు ఎందరో, అక్కున చేర్చుకునే వారు లేక మధ్యలోనే తనువు చాలించిన సందర్భాలున్నాయి. కుటుంబంలో సఖ్యత లేక కలహాల కారణంగా మనసొప్పక ఇంటి గడప దాటిన వారు ఉంటారు. దిక్కు తోచని స్థితిలో పండుటాకుల ఆకలికేకలు మనకు కనిపిస్తుంటాయి. అలాంటివారిని అక్కున చేర్చుకుని తన ఒడిలో ఆశ్రయమిస్తున్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి వృద్ధులకు తన వంతు సేవలందిస్తున్నారు. ఆదరణ లేని వృద్ధులు ఇందులో ఆశ్రయం పొందుతున్నారు. 25 మంది వృద్ధులతో ప్రస్తుతం ఆశ్రమం కొనసాగుతుంది. దాతల సహకారంతో కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. దాతలు అందించిన విరాళాలతో రెండు పూటల భోజనం, ఇతర అవసరాలు సమకూరుస్తున్నారు. శారదాదేవి సేవలకు మెచ్చి జాతీయస్థాయిలో అవార్డులు వచ్చాయి. గతేడాది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇండియన్ సోలిడేరిటీ కౌన్సిల్ పురస్కారాన్ని, ఇటీవల ఇందిరా గాంధీ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.